# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ మంగళవారం, 23 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 56 పేజీలు 08 వెల : 6/-


## వేగవంతంగా భూసేకరణ



- జాతీయ రహదారుల నిర్మాణంలో జాప్యం జరగొద్దు
- అటవీభూములకు పరిహారంగా ప్రత్యామ్నాయంగా కేటాయింపు
- సత్వర అనుమతుల కోసం త్వరలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, భూపేందర్ యాదవ్‌లతో భేటీ
- జాతీయ రహదారుల నిర్మాణంపై జరిగిన సమీక్షాసమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని అదే సమయంలో రహదారుల నిర్మాణంతో కలిగే లాభాలను రైతులకు వివరించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్లను సిఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులను త్వరగా పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, అనుమతుల జారీ, నూతన ప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతో సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. దీంతోపాటు వివిధ జిల్లాల కలెక్టర్‌లతో సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ రహదారులకు నెంబర్ల కేటాయింపునకు సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా తర్వాత జరిగే ప్రక్రియలో ఆలస్యం ఎందుకు జరుగుతుందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని తాము నివృత్తి చేస్తున్నా ఎప్పటికప్పుడు కొత్త సమస్యలను ఎందుకు లేవనెత్తుతున్నారంటూ ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సందేహాలను ఒకేసారి పంపాలని అధికారులకు సిఎం సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్ నార్త్, సౌత్‌ను రెండు వేర్వేరు ప్రాజెక్టులుగా చూడవద్దని సౌత్ కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని, వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు సిఎం సూచించారు. దానికి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు.



## సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్

- కార్మికులకు 819 కోట్ల చెల్లించనున్న యాజమాన్యం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- దసరా లోపే ఉద్యోగుల ఖాతాల్లో జమ కాంట్రాక్ట్ కార్మికులకు సైతం లాభాల వాటా చెల్లింపు

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

సింగరేణికి గత ఆర్థిక సంవత్సరం 2024-25లో వచ్చిన లాభాల నుండి కార్మికులకు లాభాల వాటా 35 శాతం చెల్లించడం జరుగుతుందని, కార్మికులకు లాభాల వాటా బోనస్ రూపేనా 819 కోట్ల రూపాయలను దసరా పండుగ లోపే కార్మికుల ఖాతాలో జమ చేయనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క లు తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రి మండలి సభ్యులతో కలిసి సచివాలయంలో వారు లాభాల బోనస్ ను ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సాధించిన 6394 కోట్ల రూపాయల లాభాలలో సింగరేణి వ్యాపార విస్తరణ ప్రణాళికల కోసం 4304 కోట్ల రూపాయలు కేటాయించగా, మిగిలిన 2360 కోట్ల రూపాయలపై 34 శాతాన్ని లాభాలవాట బోనస్ గా కార్మికులకు చెల్లించనున్నట్లు తెలిపారు. 34 శాతం లాభాల వాటా కింద సుమా 819 కోట్ల రూపాయలను కార్మికులకు లాభాల వాటా బోనస్ గా చెల్లిస్తుండగా, ఒక్కొక్కరు కార్మికుడికి సగటున 1,95,610రూపాయలు అందుకోనున్నారు. అదేవిధంగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సైతం లాభాల వాటా బోనస్ వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. గతం కన్నా 85 కోట్లు అధికం 2023-24 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 33 శాతంతో కార్మికులకు 796 కోట్ల రూపాయలను పంపిణీ చేయగా, ప్రస్తుతం 34 శాతం లాభాల వాటాతో 819 కోట్లు కార్మికులకు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇది అప్పటికన్నా 23 కోట్లు అధికమని తెలిపారు. అప్పుడు కార్మికులు సగటున 1,90,000 రూపాయలు లాభాల బోనస్ గా అందుకోగా, ప్రస్తుతం సగటున 1,95,610 రూపాయలు అందుకోనున్నారన్నారు. గత ఆర్థిక సంవత్సరం సింగరేణిలో అత్యధికంగా ఏడు లక్షల మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపడంతో ఎప్పుడు లేనంతగా 4701 కోట్ల రూపాయల నికర లాభాలు సింగరేణి ఆర్జించిందని తెలిపారు.నాడు లాభాల బోనస్ 2787... నేడు దాదాపు రెండు లక్షల రూపాయలు 1990 దశకంలో తీవ్ర నష్టాలు ఉన్న సింగరేణిని, కార్మికులు, అధికారులు సమిష్టిగా కృషి చేసి, లాభాల బాట పట్టించారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల వాటా ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వ నిర్ణయించిందని 1999-2000 సంవత్సరం తొలిసారిగా నాడు వచ్చిన 300 కోట్ల రూపాయల లాభాల్లో 10 శాతం అనగా 30 కోట్ల రూపాయలు లాభాల వాటా బోనస్ గా ప్రకటించారు. ఆసమయంలో ఉన్న ఒక లక్ష 8వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2782 రూపాయలు లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సాంప్రదాయం దేశంలోని ఏ ప్రభుత్వ రంగ పరిశ్రమలో లేదని, నాటి నుంచి సింగరేణి వరుసగా లాభాలు సాధిస్తూ, దేశాల్లోనే అగ్ర సంస్థగా నిలుస్తూ వస్తుందన్నారు. దీంతో లాభాల వాటా బోనస్ ను ప్రతి ఏడాది పెంచుతూ, కార్మికులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు.2013-24 లో లాభాల బోనస్ 20 శాతానికి పెరిగిందని అప్పుడు సగటున కార్మికులు 13,751 లాభాల బోనస్ వాటా స్వీకరించారని, 2021-22 నాటికి 30 శాతానికి చేరుకోగా, సగటున కార్మికునికి సుమారు 90 వేల రూపాయల వరకు లాభాల వాటా అందించాలన్నారు. ఈ ఏడాది సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 34 శాతం లాభాల వాటా బోనస్ గా ప్రకటించడం వల్ల మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులకు ఎక్కువ మొత్తంలో బోనస్ అందుకునే అవకాశం ఉందని, అయితే సగటున మాత్రం 1,95,610 రూపాయలు అందుకునే అవకాశం ఉందని వివరించారు. కాంట్రాక్టు కార్మికులకు లాభాల బోనస్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే సింగరేణి చరిత్రలో తొలిసారిగా సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఒప్పంద కార్మికులకు సైతం లాభాల బోనస్ చెల్లించాలని నిర్ణయించి, ఈ సంవత్సరం కార్మికులకు 5 వేల రూపాయలు లాభాల

## అబూజ్‌మడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**మావోయిస్టు కేంద్రకమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి, కడారి సత్యనారాయణరెడ్డి మృతి**

**మరో సీసీ సుజాత లొంగుబాటు**





టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

వరుస ఎన్‌కౌంటర్లలో అగ్ర నాయకత్వాన్ని కోల్పోతున్న మావోయిస్టు ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ. ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లా అబూజ్‌మడ్ అడవుల్లో సోమవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీకి చెందిన కేంద్ర కమిటీ(సీసీ) సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి (రాజుదాదా, వికల్ప్, ఉసెండీ) (63), కడారి సత్యనారాయణ రెడ్డి (కోసాదాదా, గోపన్న, బుచ్చన్న) (67) మృతిచెందారు. వీరిద్దరిదీ తెలంగాణలోని కరీంనగర్ జిల్లా. వీరిద్దరిపై రూ.40 లక్షలు చొప్పున రివార్డు ఉంది. ఘటనాస్థలం నుంచి ఏకే 47, ఇన్సాస్ రైఫిల్, బీజీఎల్ లాంచర్, భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. గత పాతికేళ్లలో ఒకరి కంటే ఎక్కువ మంది కేంద్రకమిటీ సభ్యులు ఒక ఎన్‌కౌంటరులో చనిపోవడం ఇదే తొలిసారి. 1999లో జరిగిన కొయ్యూరు ఎన్‌కౌంటరులో కేంద్ర కమిటీ సభ్యులు నల్లా ఆదిరెడ్డి (శ్యామ్, రఘు), ఎర్రంశెట్టి సంతోశ్‌రెడ్డి (మహేశ్) చనిపోయారు. ఇక.. ఈ ఒక్క నెలలోనే నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు మరణించగా, మరో సీసీ మెంబరు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్‌కౌంటర్ అయిన మల్లోజుల కోటేశ్వర్‌రావు (కిషన్‌జీ) భార్య పోతుల కల్పన (సుజాత) తెలంగాణ పోలీసులకు లొంగిపోయారు. పోలీసు వర్గాల కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లోని అబూజ్‌మడ్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్లు కేంద్ర బలగాలకు సమాచారం అందింది. దీంతో కేంద్ర బలగాలు కూంబింగ్ చేపట్టాయి. సోమవారం ఉదయం నుంచి మావోయిస్టులు, బలగాల మధ్య అడపాదడపా కాల్పులు జరిగాయి. అనంతరం ఘటనాస్థలంలో గాలించగా, ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలు కనిపించినట్టు నారాయణపూర్ ఎస్పీ రాబిన్‌సన్ తెలిపారు. వారిని అగ్ర మావోయిస్టులుగా గుర్తించినట్టు పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌ను ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయశర్మ, ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు. అడవుల్లో వర్షాలు కురుస్తూ కఠిన పరిస్థితుల ున్నా బలగాలు విజయాలు సాధిస్తున్నాయన్నారు. వచ్చే ఏడాది మార్చి 31నాటికి ఆపరేషన్ కగార్‌ను ముగించాలన్న కేంద్రం ఆదేశాలతో బలగాలు కూంబింగ్ ముమ్మరంగా చేస్తున్నాయి. కేంద్ర కమిటీ సభ్యులే లక్ష్యంగా ఎన్‌కౌంటర్లు చేస్తున్నాయి, ఇందుకుకోసం ప్రత్యేక శాటిలైట్ టెక్నాలజీని బలగాలు వినియోగించుకుంటున్నట్టు తెలుస్తోంది. గతేడాది నుంచి చూస్తే కేంద్రకమిటీ సభ్యులు చలపతి, మాం ఛీ, గణేశ్, మోడెం బాలకృష్ణ, సహదేవ్, తాజాగా రాంచంద్రారెడ్డి, సత్యనారాయణ రెడ్డి...మొత్తం 8మంది మృతి చెందారు. ఈ ఏడాది మే 25న ఎన్‌కౌంటర్ అయిన కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాళ కేశవరావు అలియాస్ బస్వరాజ్‌ను కలుపుకొంటే ఈ సంఖ్య తొమ్మిదికి చేరింది. మరో సీసీ మెంబరు సుజాత పోలీసులకు లొంగిపోయారు. మొత్తం కేంద్ర కమిటీలో ప్రస్తుతం ఎనిమిది మందే ఉన్నట్టు పోలీసువర్గాలు భావిస్తున్నాయి. కాగా, తాజా ఎన్‌కౌంటర్‌పై భిన్నాభి ప్రాయాలు వినిపిస్తున్నాయి. కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నచోట మూడ చెల భద్రత ఉంటుందని, అందులో ఎవరూ చనిపోకుండా కేవలం ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు ఎలా చనిపోతారని ప్రజాస్వామిక, పౌర హక్కుల సంస్థలు ప్రశ్నిస్తున్నాయి. లొంగిపోయిన వారు ఇచ్చిన సమాచారంతో పట్టుకుని చంపి ఉంటారని ప్రచారం జరుగుతోంది.

## డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

- ఉత్తరప్రదేశ్ కాంట్రాక్ట్ కార్మికుడు గుండెపోటుతో మృతి
- న్యాయం చేయాలని తోటి కార్మికుల ధర్నా
- నష్టపరిహారంపై ఆగ్రహం.. కాంట్రాక్టర్ నిలదీత
- అడ్డుకునేందుకు పోలీసుల యత్నం..
- సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ఘటన



టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి:-.

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం భవానిపురం డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంట్రాక్ట్ కార్మికుడు గుండెపోటుతో మృతిచెందడంతో.. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ తోటి కార్మికులు పరిశ్రమ ఎదుట ధర్నాకు దిగారు. నష్టపరిహారం ప్రకటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంట్రాక్టర్ ను నిలదీశారు. ఈ సమయంలో యాజమాన్యం, కాంట్రాక్టర్, కార్మికుల మధ్య ఘర్షణ వాతావరణం తారాస్థాయికి చేరింది. బందోబస్తుకు వచ్చిన పోలీసులు ఆందోళనకారుల్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, బలియా జిల్లా కస్మారూర్ తాలూకా, కాకర ఘాట్‌కు చెందిన వినోద్ అవాక్ (45) 2022 జులై నుంచి డెక్కన్ సిమెంట్ పరిశ్రమలో పని చేస్తున్నాడు. 'ఏపీ బావ కాంట్రాక్టర్' వద్ద అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ప్రకారం పనిచేస్తున్నాడు. పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ ఆ సమీపంలో ఉండే లేబర్ కాలనీలో నివాసముంటున్నారు. ఈనెల 21న ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో ఇంటి వద్ద వినోద్ అవాక్ బట్టలు ఉతుకుతుండగా అకస్మాత్తుగా కింద పడిపోయాడు. వెంటనే తోటి కార్మికులు పరిశ్రమలోని ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం, అంబులెన్స్‌లో మిర్యాలగూడలోని మ్యాక్స్ కేర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అనంతరం ప్రభుత్వ ఏరియాస్పత్రికి తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. గుండెపోటుతో కార్మికుడు మృతిచెందినట్టు వైద్యులు రిపోర్టు ఇచ్చారు. సదరు కాంట్రాక్టర్ అదే రాత్రి మిర్యాలగూడ ఏరియాస్పత్రి నుంచి వినోద్ మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా మరో నలుగురు కార్మికులతో స్వస్థలానికి తరలించారు. అయితే, మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలంటూ సోమవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన సుమారు 150 మంది కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించారు. యాజమాన్యంతో సంబంధం లేకుండా అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టర్ రూ.5 లక్షల నష్టపరిహారం ఇస్తానని చెప్పాడు. కాదు. రూ.20 లక్షలు ఇవ్వాలని కార్మికులు డిమాండ్ చేశారు. దాంతో కాంట్రాక్టర్, యాజమాన్యం, కార్మికుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కాస్త ఘర్షణ వాతావరణం నెలకొంది. యాజమాన్యం పోలీసులకు సమాచారమిచ్చింది. ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. అప్పటికే ఆగ్రహంతో ఉన్న కార్మికులు పరిశ్రమలోని సెక్యూరిటీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. ఈ ఘటనలో పోలీసులు కార్మికులను అడ్డుకునే క్రమంలో తీవ్ర వాగ్వాదం, తోపులాట చోటు చేసుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
23-09-2025
2

## తెలంగాణ మలిదశ ఉద్యమ కెరటం నేలరాలింది

**దర్శనపు కృష్ణమూర్తి మృతి**

**లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**

**పార్థివ దేహానికి పూలమాల అర్పించిన మందుల సామేల్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి మెయిన్ సెంటర్లో వ్యాపారం చేస్తూ అతని స్వగ్రామమైన కాసర్ల పాడు గ్రామంలో నిరుపేద కుటుంబంలో పుట్టి న దర్శనపు కృష్ణమూర్తి పార్థివ దేహం వద్ద ఎమ్మెల్యే సామేల్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం మొదటిలోనే నాకు పరిచయమై ఉ ద్యమకారునిగా మంచి పేరు తెచ్చుకున్న కృష్ణమూర్తిని నా తమ్ముగా భావించి నాకు అర్వపల్లి మండలంలో కుడి భుజంగా ఆశ్రయమిచ్చి అతని అనుచర గణంతో ఈ మండలంలో తెలంగాణ ఉద్యమాన్ని సాగించామన్నారు. కమ్యూనిస్టు భావజాలమే వీరి చిన్నప్పటి నుండి దొరలను వ్యతిరేకించిన సిపిఎం పార్టీ భావజాలంతో ఉద్యమాలలో పనిచేస్తూ మొక్కవోని ధైర్యంతో 2009లో తెలంగాణ మలిదశ ఉద్యమం జరిగేటప్పుడు అర్వపల్లి లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ , మొట్టమొదటిగా ధైర్యంగా టిఆర్ఎస్ పార్టీలో చేరి జెండా ఎగురవేసిన ఘనత ఈ అమరునికే దక్కిందన్నారు. మలిదశ ఉద్యమంలో మిలియన్ సాగర హారంలో పాల్గొని పోలీసుల చేత లాఠీ దెబ్బలు తిన్నాడు అని అన్నారు, కాంగ్రెస్ పార్టీ మందుల సామెల్ కు టికెట్ ఇవ్వగానే తనకున్న బంధంతో కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకొని పార్టీలో జాయిన్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉద్యమ నేత మందుల సామెల్ ఈరోజు ఎమ్మెల్యే కావడానికి కూడా ఆయన వంతు పాత్ర మరువలేనిదని పార్టీ కార్యకర్తలు అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కృష్ణమూర్తి మరణించడం ఎంతో బాధాకరం అని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఆయనతోపాటు మండలంలోని పలు పార్టీల నాయకులు ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## తప్పుడు చట్టాలతో ఆదివాసీల జీవితాలు చిన్నాభిన్నం

**టేకం శంకర్ మృతి ఆదివాసీ ఉద్యమాలకు తీరని లోటు**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య**

**జిల్లా కార్యదర్శి సంకె రవి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకు వస్తున్న తప్పుడు చట్టాల మూలంగా ఆదివాసీల జీవితాలు చిన్న భిన్నం అవుతున్నాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శి సంకె రవి లు విమర్శించారు. జిల్లాలోని కాసీపేట మండలం కొత్త తిర్మలపూర్ గూడెంలో ఇటీవల మరణించిన సిపిఎం నాయకుడు టేకం శంకర్ సంతాప సభ సోమవారం కొత్త తిర్మలపూర్ గూడెంలో టేకం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ చిత్రపటానికి సిపిఎం నాయకులు పలు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆశయ్య, రవి లు మాట్లాడుతూ, టేకం శంకర్ గత 25 ఏళ్లుగా సిపిఎం పార్టీలో ఉంటూ, ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్రలో,ధర్నాలు, పలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు.నిత్యం ఆదివాసీల బాగు కోసం పనిచేసిన టేకం శంకర్ లాంటి నాయకులు మరణించడం ఆదివాసి ఉద్యమాలకు తీరని నష్టమని తెలిపారు.దేశానికి వచ్చి 79 సంవత్సరాలు గడిచిపోయిన నేటికీ ఆదివాసీలకు,వారి గూడేలకు రవాణా సౌకర్యం,విద్యా,వైద్యం అందని ద్రాక్ష గానే ఉన్నది. వారు సాగు చేసుకుంటున్న భూములకు రక్షణ లేకుండా పోతుందని ఆరోపించారు. ఆదివాసీ సమస్యలపై పోరాటంలో కీలకపాత్ర పోషించిన శంకర్ లాంటి నాయకులు మరణించడం ఆదివాసీ ఉద్యమానికి నష్టమని గుర్తు చేశారు. రాబోయే కాలంలో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కనికరం అశోక్, రజక సంఘం నాయకులు పాయిరాల రాములు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు ఆత్రం రవికుమార్, జిల్లా నాయకులు గోమాస ప్రకాష్, సిపిఎం నాయకులు కొమ్ముల బాపు, టేకం శంకర్ కుటుంబం సభ్యులు, మారు బాయి, హన్మంతు, తిరుపతి, పార్వతీ బాయి. అనిత, ఆత్రం బాబురావు, భగవంత్ రావు, సిడం తిరుపతి,టేకం భీం,టేకం మారుతాయి లు పాల్గొన్నారు.

## లాభాల వాటాపై రాష్ట్ర ప్రభుత్వం కుట్ర

**ప్రభుత్వాన్ని తలగ్గిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు**

**వాస్తవ లాభాలపై 34 శాతం వాటా చెల్లించాలి**

**బిఎమ్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.

సింగరేణి కార్మికుల లాభాల వాటాను పంపిణీ చేయుటలో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరించడంతో లాభాల వాటా తగ్గాయని, వ్యతిరేకించాల్సిన సింగరేణి గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి లు రాష్ట్ర ప్రభుత్వానికి తలొగ్గాయని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సోమవారం ప్రకటనలో ఆరోపించారు. సింగరేణి కి 2024 – 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాల పైన 34 శాతం వాటాను పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం లాభాల్లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరిట నిధులు మళ్లించి, ఇష్టానుసారంగా వ్యవహరించడంతో ఆ ప్రభుత్వ హయాంలో కార్మికులు గోస పడి మోసపోయారని, వారికి కోల్ బెల్ట్ ప్రాంత ప్రజలు తగిన గుణపాఠం చెప్పడంతో అధికారం కోల్పోయారని గుర్తు చేశారు. గత సంవత్సరం 4701 కోట్లు వాస్తవ లాభాలు ప్రకటించి 33 శాతం అనగా 1551.33 కోట్లు పంపిణీ చేయవలసిన లాభాల వాటా, అభివృద్ధి నిధుల పేరిట 2289 కోట్ల రూపాయలు లాభాల వాటాను మళ్లించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 2412 కోట్ల పైన 33 శాతం పేరిట 796 కోట్లు పంపిణి కార్మికులకు లాభాల వాటా పంపిణి చేసిందని గుర్తు చేశారు. అది కేవలం 16.93% మాత్రమే పంపిణి జరిగిందని వివరించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లు ఇందులో 34 శాతం లాభాల వాటా 2173.96 కోట్ల రూపాయలు, సింగరేణి కార్మికులకు పంపిణి చేయవలసి ఉండగా 4034 కోట్ల రూపాయలు అభివృద్ధి పేరిట లాభాల వాటాను దారి మళ్లించిన యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం 2360 కోట్ల లాభాల వాటా పంపిణి 34 శాతం అని కుట్ర పూరితమైన అంకెల గారడీ చేసిందని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం, అంకెల గారెడికి సింగరేణిలో గెలిచిన సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి తలోగ్గాయని విమర్శించారు. కేవలం 2360 కోట్ల పైన 34 శాతం రూపాయలు 802.4 కోట్ల లాభాల వాటా, కాంట్రాక్ట్ కార్మికులకు 5500 రూపాయలు లెక్కించగా 16.6 కోట్ల రూపాయలు మొత్తం 819 కోట్ల రూపాయలు మాత్రమే పంపిణి చెయ్యనుండగా, కేవలం 12.8 శాతం మాత్రమే కార్మికులకు లాభాల వాటా లభించిందని వివరించారు. అంకెల గారడీతో కార్మికులను సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచాయని విమర్శించారు. సింగరేణి కార్మికుల లాభాల వాటా పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి, 65 మంది ప్రజాప్రతినిధులతో అట్టహాసంగా నిర్వహించి, అంకెల గారడి తో సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి, ఆర్థికంగా నష్టం చేసిందని ఆరోపించారు. సింగరేణి కార్మికుల శ్రమ, చెమట రక్తం చుక్కలతో సాధించిన లాభాలను పంపిణీ చేయుటలో ఆర్థికంగా నష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి, వాస్తవ లాభాలపైన 34శాతం వాటాను పంపిణీ చేయుటకు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు ధోనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి సాయం...



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రం ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన పోలేపాక సోమలక్ష్మి (భర్త పోలేపాక మురళి )ఇటీవల కాలంలో మరణించడం జరిగింది.. వారి కుటుంబాన్ని తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి పోలేపాక సోమలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. వారి ఏకైక కూతురు అయిన పోలేపాక నందిని పేరు మీద పోస్ట్ ఆఫీస్ నందు 10500 రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం రామ్మూర్తి,తుంగతుర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గంగరాజు,తుంగతుర్తి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంకూరి మల్లయ్య (కండక్టర్), బొంకూరి సుదర్శన్ డైరెక్టర్, బొంకూరి నాగయ్య,బొంకూరి రవి,కొండ నాగేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల శ్రీను,తుంగతుర్తి యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ బొంకూరి రంజిత్, మరికంటి అశోక్, కొండగడుపుల నవీన్, బొంకూరి వెంకన్న, కొండగడుపుల సతీష్,తదితరులు పాల్గొన్నారు..

## ఆదిలాబాద్‌లో ఖాన్స్ నుతానా ఫ్యాషన్స్ షోరూమ్ ప్రారంభం

**సందడి చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి**





టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా ప్రతినిధి ఆదిలాబాద్ సెప్టెంబరు22

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సినిమా రోడ్ లో మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ కుమారుడు అనాస్ ఖాన్ అధ్వర్యంలో ఏర్పాటు చెసిన నుతనా ఖాన్స్ ఫ్యాషన్స్ షో రూమ్ను సోమవారం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు .ఈ ప్రారంబా వేడుకలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గోని సందడి చేశారు. ఈ సందర్భంగా ఖాన్స్ ఫ్యాషన్స్ షో రూమ్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలుపారు.వ్యాపారంలో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని వ్యాపార రంగంలో విజయం సాధించాలని ఆకాంక్షించరు.అనంతరం పట్టణంలోని భుక్తాపూర్ లో ఏర్పాటుచేసిన ఉదాడి రమేష్, ఉదాడి సురేష్ లు నూతనంగా ఏర్పాటు చేసిన లారెల్స్ ఫ్యాబ్రిక్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని షాప్ నిర్వాహకులకు అభినందనలు తేలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి



టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన బత్తుకమ్మ వేడుకలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి లు పాల్గోని సందడి చేశారు .ప్రత్యక పూలతో తాయారు చేసిన బత్తుకమ్మలను ఎత్తుకొని అందరినీ అలరించారు.జిల్లా కలెక్టర్ మట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ వేడుకలను అదికారికంగా నిర్వహించాలని ఉత్తరవులు జారి జరిగిందన్నారు.ప్రతి ప్రభుత్వ శాఖ బతుకమ్మ సంబురాలు 9రోజులు నిర్వహించాలని కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి**

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



జిల్లా ప్రజాల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టలని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి అన్నారు. ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమ వారం ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జిదారులు వారి సమస్యల ను వెన్నపించారు. ఈ సందర్భంగా. అదనపు కలెక్టర్ వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమములో వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి



దేవి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా సోమవారం నెరడిగొండ మండలంలోని రాజురా గ్రామంలో గల దుర్గాదేవి ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలపై ఆ దేవి ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. నియోజకవర్గ ప్రజలందరికీ దేవి నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు

## పిఎం మన్‌కీ బాత్‌లో ప్రశంసలు అందుకున్న ఉపాధ్యాయుడు కైలాస్‌కు ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రముఖ రచయిత , ఉపాధ్యాయుడు పిఎం మన్ కీ బాత్ లో ప్రశంసలు అందుకున్న తొడసం కైలాస్ ను ఉట్నూర్ సన్ షైన్ స్కూల్ యాజమాన్యం సోమవారం ఉట్నూర్ లో ఘనంగా సన్మానించరు. ఇటీవల రాష్ట్రపతి విందు కార్యక్రమంలో పాల్గొని వచ్చిన తొడసం కైలాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంటే నిరంతర విద్యార్థిగా ఉండాలని, నూతన టెక్నాలజీకి అనుగుణంగా మన బోధన ఉండాలని సూచించారు. వినూత్న పద్ధతిలో విద్యాబోధన చేస్తూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షబ్బీర్ అహ్మద్, ప్రిన్సిపాల్ పర్వీణ్, టీచర్ మోటివేటర్స్ జబడే రవి, మరియు కడప నుండి వచ్చిన రవి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
23-09-2025


# కొండను తవ్వి ఎలుకలు పట్టిన చందంగా లాభాల వాటా ప్రకటన

**సింగరేణి లాభాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి**

**ఎస్సీఈయు(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

సింగరేణి యాజమాన్యం సోమవారం హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, యూనియన్ నాయకులు సమక్షంలో ప్రకటించిన లాభాలు కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా ఉన్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి సోమవారం ప్రకటనలో ఎద్దేవ చేశారు. సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలు ప్రకటించకుండా, ఆర్థిక సంవత్సరం ముగిసి నెలలు గడుస్తున్నప్పటికీ కార్మికులు, కార్మిక సంఘాల ఆందోళనలు, పోరాటాల ఫలితంగా నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో జరిగిన సమావేశంలో లాభాలు ప్రక టించడం జరిగిందని, 2024-25 ఆర్థిక సంవత్సరం వాస్తవ లాభాలు 6394 కోట్లు కాగా అందులో 4034 కోట్లు పక్కనపెట్టి 2360 కోట్లపై 34 శాతం 802.40 కోట్ల రూపాయలు కార్మికులకు చెల్లించడం జరుగుతుందని, అదే విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో 5 వేల రూపాయలు చెల్లించగా ఈసారి రూ.5500లు చెల్లించ డానికి నిర్ణయించి, పర్మినెంట్ కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు నిరాశ మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవ లాభాలు దాచిపెట్టి, ఇన్ని రోజులు కార్మికులను, కార్మిక సంఘాలను ఆందోళన బాట పట్టించి, చివరకు రాష్ట్ర ప్రభుత్వం జోక్యాన్ని కల్పించి, కార్మికులను మరోసారి మోసం చేయడానికి కారణమైన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి లను కార్మికులు నిలదీయాలని పిలిపించారు. ఈ లాభాల ప్రకటన సందర్భంగా కార్మికులు ఆశించిన విధంగా మారు పేర్ల సమస్య పరిష్కారం, సొంతింటి పథకం అమలు, రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 42 వేల కోట్ల రూపాయలు చెల్లింపు, అలవెన్సులపై ఐటి కార్మికులకు తిరిగి చెల్లింపు, దసరా సెలవు అక్టోబర్ 3న ఇవ్వడానికి అంగీకారం తదితర అంశాలపై పరిష్కారం దొరుకుతుందని ఆశించిన కార్మికులకు నిరాశ మిగిలిందన్నారు. ఇప్పటికైనా సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి లను కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజకీయ జోక్యాన్ని తగ్గించడానికి ఐక్య పోరాటాలే పరిష్కారం అన్న విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. గత సంవత్సరం లాభాలు పంచగా, మిగిలిన డబ్బులు ఈ సంవత్సరం మిగిలిన డబ్బులు అసలు ఎటు పోతున్నాయో తెలియని పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం సింగరేణి లాభాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## నిరుపేదలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి వారికి అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం బి 1 క్వార్టర్ లో సోమవారం పట్టణంలోని 21 వార్డుకు చెందిన తగురం రవి కి మంజూరైన 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ, పేదలకు మెరుగైన వైద్య సేవలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల గల ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయలకు పెంచడం తోపాటు ముఖ్య మంత్రి సహాయ నిధితో పేదల ఆరోగ్యానికి చేయూతనందిస్తుందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి జమీల్, కడారి జీవన్ కుమార్, సోత్కు ఉదయ్, బండి శంకర్ గౌడ్, బుర్ర ఆంజనేయులు గౌడ్, సట్ల సంతోష్, నిజాం, రమేష్, సంతోష్ లు పాల్గొన్నారు.

## బాలా త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో సోమవారం మొదటి రోజు బాల త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు చక్రపాణి మంత్ర ఉచ్ఛరణతో మండపంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా, అమ్మవారికి దొంతమల్ల ఉషారాణి-రమేష్, పిల్లి లావణ్య-రవికిరణ్ దంపతులు అమ్మవారిని అలంకరించి, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మండపానికి విచ్చేసిన మహిళ భక్తులకు వాయినాలు అందజేసి, తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, శ్యామ్ కుమార్, వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, వేల్పుల పోచమ్మ, వనపర్తి ప్రశాంతి లు పాల్గొన్నారు.

## మహిళా ప్రజా భద్రత పోలీసుల బాధ్యత

**బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకలకు భద్రతా ఏర్పాట్లు పూర్తి**

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విషిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ప్రకటనలో తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్ టీజింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం, మహిళల రక్షణ పోలీసుల బాధ్యత అని తెలిపారు. పోలీసులు ప్రత్యేకంగా నిఘా, పర్యవేక్షణ నిర్వహించడంతో పాటు, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పిస్తామన్నారు. ముఖ్యంగా సాయంత్రం పూట బతుకమ్మలు ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలు, పిల్లలకు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, విజిబుల్ గా ఉంటూ, వెంటనే స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. బతుకమ్మ పండుగ సంబరాల సమయంలో మహిళల, ప్రజల భద్రతను పర్యవేక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత, ప్రజలు సురక్షితంగా, పండుగను ఆనందించేలా చూడటానికి పోలీసులు కృషి చేస్తుందన్నారు. దుర్గామాత నవరాత్రి వేడుకలను రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా శాంతియుత వాతావరణంలో నిర్వహించడం కోసం అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని తెలిపారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే, కఠినమైన చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్, డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలు, వదంతులను నమ్మ వద్దన్నారు. పండుగ ఉత్సవాలను సురక్షితంగా జరుపుకోవడంలో పోలీస్ అధికారులకు సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతో ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీస్ నిఘా కొనసాగుతుందని తెలిపారు. పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీల ప్రజలు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు నమోదు చేసుకొని, వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిదంగా మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు.

## ఈవీఎంల గోదాంను పరిసిలించిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

నిర్మల్ జిల్లా కేంద్రంలోని. ఈవీఎంల గోదాంను సోమవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదికారులతో కలిసి పరిసిలించారు. కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంలో భద్రపరచిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీ ప్యాట్లను తనిఖీ చేసి సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతానికి ఎలాంటి లోటు ఉండకూడదని స్పష్టం చేశారు. గోదాంలో భద్రతా ఏర్పాట్లను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. 24 గంటల సెక్యూరిటీ, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని సూచించారు. పోలీసు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. పారదర్శకమైన ఎన్నికల కోసం అన్ని చర్యలు కచ్చితంగా అమలు చేయాలనీ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సర్ఫరాజ్, సిబ్బంది రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా,



టైమ్స్ ఆఫ్ వార్త ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పెన్ గంగ భవన్ లో సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయం ను ప్రారంభించరు ఈ సందర్బంగా కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి

**రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**సైబర్ వారియర్స్ తో సమావేశం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ సెక్యూరిటీ పై అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని, తమతమ పోలీస్ స్టేషన్ ల పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలలో అవగాహన కల్పించి, ప్రజలను చైతన్య పరచాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో సైబర్ వారియర్స్ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సైబర్ వారియర్స్ కు హైదరాబాద్ టిజిసిఎస్బి పంపించిన టీ షర్ట్ లను అందజేశారు. అనంతరం సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, సైబర్ వారియర్స్ గా పని చేస్తున్నటువంటి వారి పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. సైబర్ వారియర్స్ కి అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, విధులలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా విచారణ నిర్వహించి, సైబర్ బాధితులకి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈసందర్భంగా రామగుండం కమిషనరేట్ పరిధిలో ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా మొత్తం 134 సైబర్ కేసులలో 41,81,824 రూపాయలు బాధితులకు డబ్బులు వారి సంబంధిత ఖాతాలకు రిఫండ్ కావడం



జరిగిందని, లోక్ అదాలత్ సంబంధించి అధిక కేసులు రిఫండ్ అయ్యేలా కృషి చేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు సైబర్ వారియర్స్ పోలీస్ కానిస్టేబుల్ లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస్, సిసిపిఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, సీసీ హరీష్, సైబర్ వారియర్స్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాస్తవ లాభాల నుండి కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




సింగరేణి సంస్థకు 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలైన 6394 కోట్లు నుండి కార్మికులకు లాభాల వాటా 34 శాతం చెల్లించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ ఎం ఎస్) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పార్వతి రాజిరెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణం లోని యూనియన్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, నేడు ప్రకటించిన 6394 కోట్ల లాభాల నుండి 4034 కోట్లు కొత్త గనుల కోసం అనడం విచారకరమని, కొత్తగనులు, సింగరేణి అభివృద్ధి కొరకు ట్రాన్కో, జెన్కో బకాయిలు 42 వేల కోట్ల నుండి వెచ్చించాలి కానీ కార్మికుల లాభాల నుండి కోత పెట్టడం అన్యాయమని వాపోయారు. లాభాల వాటాకై గంపెడాశతో ఎదురుచూస్తున్న సింగరేణి కార్మికులకు నిరాశే మిగిలిందని తెలిపారు. 5 లక్షల రూపాయలు వచ్చే లాభాల వాటా 2లక్షల రూపాయలు రావడం శోచనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులకు సైతం కేవలం 5,500 లాభాల వాటా బదులు కనీసం 10 వేల రూపాయలు ప్రకటిస్తే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. అదేవిధంగా పిఎల్ఆర్ బోనస్ కు సంబంధించి నేడు ఢిల్లీలో జరగాల్సిన సమావేశం కోర్టు ఆదేశాల కారణంగా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వాయిదా పడిందని తెలిపారు. ఐ ఎన్ టి సి యూనియన్ అంతర్గత వివాదంతో కోర్టుకు వెళ్లడం, కోల్ ఇండియా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా పిఎల్ఆర్ బోనస్ కు సంబంధించి జరగాల్సిన సమావేశం కోర్టు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వాయిదా పడిందని, దీపావళి బోనస్ ఐఎన్టియుసి రెండువర్గాల కుమ్ములాటలతో చర్చలు జరగక సింగరేణి కార్మికులకు నష్టం జరిగే అవకాశం ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి , చొప్పరి రామస్వామి, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**శ్రీనివాస్ కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నిరుపేదలకు ఎల్లప్పుడూ ప్రజా సేవా వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటూ, సహాయం అందిస్తుందని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షుడు నందిపాట రాజు లు తెలిపారు. పట్టణంలోని 3వ జోన్ రామాలయం సమీపంలో నివాసం ఉండే హనుమండ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా, సోమవారం సొసైటీ ఆధ్వర్యంలో మాయా ఫౌండేషన్ సహకారంతో శ్రీనివాస్ కుటుంబానికి 25 కిలోల బియ్యం, నెల రోజులకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ అజీమొద్దీన్, నందిపాట రాజు లు మాట్లాడుతూ, టైలరింగ్ పనిచేస్తూ జీవనం కొనసాగించే హనుమండ్ల శ్రీనివాస్ ఇటీవల పక్షవాతం రావడంతో అతని కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. పేద ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా సొసైటీ ఆధ్వర్యంలో తప్పక సహాయం అందజేస్తామన్నారు. నేటి కార్యక్రమానికి సహకరించిన మాయ ఫౌండేషన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు జావిద్ పాషా, చిలువేరి రాజు, నాగరాజు, శేఖర్, అరుణ్ దేవ్ లు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (23-09-2025)MADK_times of varha main (13-2).qxd 9/23/2025 7:55 AM Page 4



# భీమారం ప్రజలకు చేరువలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద**






టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని భీమారం మండల ప్రజలకు చేరువలో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్ మోహన్, మండల తహశీల్దార్ వనజా రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, జిల్లా ప్రజల సంక్షేమంలో భాగంగా భీమారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 15వ ఆర్థిక ప్రణాళికలో 1 కోటి 43 లక్షల రూపాయల నిధులతో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం సిసి రోడ్లు, మురుగు నీటి వ్యవస్థ నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేసి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. భీమారంలో 15 కోట్ల రూపాయలతో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెన్నూర్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది, పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి మండలాలలో పంట సాగుకు అవసరమైన 500 టన్నుల యూరియా అదనంగా అందించడం జరుగుతుందని, రైతులు ముందస్తుగా రబీ కోసం కాకుండా అవసరం మేరకు యూరియా వినియోగించుకోవాలని సూచించారు. రామగుండం ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 10వేల కోట్ల రూపాయలతో ఎరువుల పరిశ్రమను తిరిగి ప్రారంభించడం జరిగిందని, ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలలో అవసరమైన యూరియా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సింగరేణి సంస్థలో గత సంవత్సరం 4 వేల 800 కోట్ల రూపాయల లాభం రాగా ఈ సంవత్సరం 6 వేల 340 కోట్ల రూపాయలు లాభం వచ్చిందని, రెగ్యులర్ కార్మికులకు 34 శాతం బోనస్, ఒప్పంద కార్మికులకు 5 వేల 500 రూపాయల బోనస్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మండల ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, ఇందులో భాగంగా అంబులెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధులకు వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కృషి చేస్తామని, ఇందులో భాగంగా అవసరమైన ఫర్నిచర్, వైద్యులు, సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లతో ప్రజలకు వైద్య సేవలు అందించడంతో పాటు జిల్లాలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో నిపుణులైన వైద్యులచే ప్రత్యేక వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆశ్రమ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించి, నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండలంలోని 33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా చెన్నూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్యులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## భూ సేకరణ, నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

టైమ్స్



ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూ సేకరణ, నష్ట పరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాతీయ రహదారులు, అటవీ, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు, అదనపు కలెక్టర్లతో హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, హైదరాబాద్ - విజయవాడ 6 వరుసల జాతీయ రహదారి- 65 రోడ్డు పనులు, హైదరాబాద్ నుండి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్, హైదరాబాద్ - శ్రీశైలం 4 వరుసల జాతీయ రహదారి 765 రోడ్డు పనులు, జాతీయ రహదారి 163 మన్నెగూడ సెక్షన్ 4 వరుసల రోడ్డు, హైదరాబాద్ - మంచిర్యాల 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడార్ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో చేపడుతున్న జాతీయ రహదారులు, గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా భూ సేకరణ, నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల సంస్థ, రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తూ భూసేకరణ పూర్తి చేయాలని తెలిపారు. జాతీయ రహదారి 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేయాలని, రహదారి పరిధిలో ఉన్న జిల్లాల కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షించాలని సూచించారు. భూ సేకరణ ప్రక్రియలు కలెక్టర్లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల సంస్థ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జి పరిధిలో 3వ విడత ఆర్బిట్రేషన్ కొరకు దాఖలు చేసిన 114 కేసులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 63 కు సంబంధించి జిల్లాకు చెందిన 17 గ్రామాలలో కోర్టు స్టే కలిగిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాలలో అవార్డు జారీ చేయడం జరిగిందని, అక్టోబర్ 30లోగా ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖామంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. సోమవారం జిల్లాలోని చెన్నూరు పట్టణంలో గల శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందించడం జరుగుతుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు గూడు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు చొప్పున అందించడం జరుగుతుందని, డిసెంబర్ - 2025 తరువాత చెన్నూర్ నియోజకవర్గానికి 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి అర్హత గల లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అర్హత కలిగి ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. విద్యావ్యవస్థను పటిష్టపరిచే చర్యలలో భాగంగా జిల్లాలోని సోమనపల్లి గ్రామంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం సదుపాయాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెన్నూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 2 కోట్ల 20 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిఎంఎఫ్టి, సిఎస్ఆర్ క్రింద 1 కోటి రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విద్యావ్యవస్థ బలోపేతం చేసే దిశగా దాదాపు 10 వేల మంది నిష్ణాతులైన ఉపాధ్యాయులను భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గం పరిధిలోని పాత ప్రభుత్వ పాఠశాల భవనాలను గుర్తించి అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చెన్నూరు పట్టణంలో 6 పడకలుగా ఉన్న డయాలసిస్ సెంటర్ ను 10 పడకలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని గ్రామాలకు 20 లక్షల రూపాయల నుండి 30 లక్షల రూపాయల వరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల రూపాయల పరిమితితో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం మండలంలోని 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## "పూలకు పూజలు చేసేటి" బతుకమ్మ సాంగ్‌ను ఆవిష్కరించిన మంత్రి సీతక్క



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాకు చెందిన రచయిత నిర్మాత పొట్టాల నాగరాజు రచించిన పూలకు పూజలు చేసేటి మా అక్క చెల్లెల బతుకమ్మ పాట ను రాష్ట్రమంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) సోమవారం ములుగు లో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సీతక్కను నాగరాజు శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈ పాట విశేష ప్రజాదరణ పొందాలని ఆకాంక్షించారు. తదనంతరం గేయ రచయిత, నిర్మాత పొట్టాల నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ ఆడబిడ్డల సాంస్కృతిక, అతిపెద్ద పండుగైన బతుకమ్మ పండుగ, అక్క చెల్లెలు, అన్నదమ్ములు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల బంధాలు, బంధుత్వాలు ఎలా ఉంటాయో కళ్లకు కట్టినట్టుగా చక్కని దృశ్యకావ్యాన్ని ప్రజల ముందుకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ అద్భుతమైన పాటను ప్రజలందరూ ఆనందించి, ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ గేయం చిత్రీకరణలో గేయ రచయిత, నిర్మాత పొట్టాల నాగరాజు, గాయకులు కొంగరి కృష్ణ, మమత రమేష్, రికార్డింగ్ హైదరాబాద్ కు చెందిన ఎస్ 1 స్టూడియో, మ్యూజిక్ శాండీ, కెమెరామెన్ విజయ్ కుమార్, దుర్గం, జుబీర్, ప్రేమ్, కొరియోగ్రాఫర్ వెంకటేష్ నర్వ, దర్శకత్వం తిరుపతి కే వర్మ లు అందించారని, ఈ వీడియో ఆల్బమ్ చిత్రీకరణలో నాగరాజు మేఘన శరణ్య, అనుస్మరణ్, రోహిణి, జ్యోతి, సంటక్క, సరిత, రాజన్న, సౌమ్య, రమేష్, కలీం, మల్లేష్, రామస్వామి, చందు తదితర నటీనటులు నటించారని తెలిపారు. ఈ పాట చిత్రీకరణ సమీప ప్రాంతాలైన గోదావరిఖని,మంచిర్యాల, మంచిర్యాల బృందావనం స్టూడియో, జైపూర్ మండలం తదితర ప్రాంతాల్లో చిత్రీకరణ జరిగిందన్నారు. బతుకమ్మ పండుగ వేళ ప్రజలందరూ ఈ పాటను ఆదరించి, ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గేయ రచయిత, నిర్మాత పొటాలు నాగరాజు, గంజి రాజన్న, కొరియోగ్రాఫర్ వెంకటేష్, కలీమ్, సమ్మన్న, సురేష్, విజయ్, లక్కీ లు పాల్గొన్నారు.

## బాలానగర్ డివిజన్ మహిళలకు బతుకమ్మ మొదటి బహుమతి..

**అభినందించిన అధికారులు..**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్పల్లి సర్కిల్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు ఘనంగా బతుకమ్మ ఆటలు ఆడారు. కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ భోగేశ్వర్లు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల పోటీలు జరిగాయి. న్యాయ నిర్ణేతలుగా యుబిడి అధికారిని, డిఇ(ఎలక్ట్రికల్), యుసిడి నుండి ఇందుజా వ్యవహరించారు. ఇరవై ఒక్క తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చిన 120 బాలానగర్ డివిజన్ కు మొదటి బహుమతి లభించింది. మహిళా గ్రూపు సభ్యులు చింతా యాదమ్మ, మధులత, కవిత కాతురాయ, మల్లి గారి భారతి, నిర్మలను అధికారులు అభినందించారు. ఆల్విన్ కాలనీ డివి జన్ కు రెండవ బహుమతి, కూకట్ పల్లి డివిజన్ కు మూడవ బహుమతి లభించింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు మహిపాల్ రెడ్డి, పాపన్న గౌడ్, సుజాతా, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు...




# వాయిదా పడిన పిఎల్ఆర్ బోనస్ పై సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-.

దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు చెల్లించే పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డ్ (పిఎల్ఆర్), దీపావళి బోనస్ చెల్లింపుపై సోమవారం న్యూఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలతో కోలిండియా యాజమాన్యం,సింగరేణి యాజమాన్యంతో జరగాల్సిన చర్చలు వాయిదా పడ్డాయి. జెబిసిసిఐ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో ఐఎన్టీయూసీ ప్రాతినిధ్యంపై తలెత్తిన వివాదం సుప్రీంకోర్టులో కొనసాగుతుండగా, తాజాగా కోర్టు ఉత్తర్వులు వెలువడే వరకు సమావేశాన్ని వాయిదా వేయాల్సిందిగా కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో నేడు జరగాల్సిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశం వాయిదా పడింది. ఐఎన్టియుసి యూనియన్ లో నెలకొన్న గ్రూప్ తగాదాల నేపథ్యంలో నేటి పిఎల్ఆర్ బోనస్ కై జరిగే సమావేశం వాయిదా పడటం గమనార్హం. ఈచర్చల్లో 2024-25 ఆర్థిక సంవత్సరంలో కోల్ ఇండియాకు వచ్చిన లాభాల్లో కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ చెల్లింపు పై నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. బొగ్గు పరిశ్రమలకు 2023-24 ఆర్థిక సంవత్సరం వచ్చిన లాభాల్లో నుండి కార్మికులకు పిఎల్ఆర్ బోనస్ 93,750రూపాయలు కోలిండియా , సింగరేణి యాజమాన్యాలు కార్మికులకు చెల్లించారు. ఈసమావేశంలో కోలిండియా ప్రతినిధులతో పాటు సింగరేణి ప్రతినిధులు , జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ , సిఐటియు , హెచ్ఎంఎస్ , బిఎంఎస్ నాయకులు హాజరుకానుండగా ఐఎన్టియూస్ కోర్టు వివాదంతో చర్చలు ఆగిపోగా, మంగళవారం చర్చలు జరిగే అవకాశం కలదంటూ సోషల్ మీడియా వేదికగా వార్తలు వెలువడుతున్నాయి. ఈ



పిఎల్ఆర్ బోనస్ కోలిండియాలో దసరా పండుగ ముందు చెల్లిస్తుండగా,సింగరేణిలో దీపావళి పండుగకు ముందు చెల్లించడం ఆనవాయితీగా వస్తుంది.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
23-09-2025
5

## దేవి శరన్నవరాత్రోత్సవాలు..

### పట్టు వస్త్రాలు సర్పించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు.



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద డివిజన్లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం సుమిత్ర నగర్ నందు దేవి శరన్నవరాత్రోత్స వములు భాగంగా స్థానిక నాయకులతో, భక్తులతో కలిసి మొదటి రోజు పూజలలో పాల్గొని నాగదేవత దేవాలయం నుండి పట్టు వస్త్రాలు అమ్మ వారికి సమర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..

## భాగ్యలక్ష్మీ జువెలర్స్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ ఏంఐజి -4, ధర్మారెడ్డి కాలనీ లో సురునార్ హనుమంత్ యాదవ్ ,బొంత వెంకట రమణ యాదవ్ ఆహ్వానం మేరకు భాగ్య లక్ష్మీ జువెలర్స్ షాప్ ప్రారంభోత్సవానికి కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విశిష్ఠ అతిథిగా పాల్గొన్నారు .ఈ సందర్భంగా పశుపాద్ నాథ్ ట్రస్టు ఆశ్రమం వారు కె.వెంకటేశ్వర స్వామీజీ ప్రేమ్ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, సుర్నర్ యాదవ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం గర్భాలయ ముఖద్వార ప్రతిష్ఠా కార్యక్రమం..

### ముఖ్య అతిధులు గా జగదీశ్వర్ గౌడ్, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

124 ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జి.రవి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం గర్భాలయ ముఖద్వార ప్రతిష్టా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు నల్లా సంజీవ్ రెడ్డి, ముఖ్యాతిధులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీషా సత్తూర్, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, పీజేఆర్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు..

## లావణ్యకు బిఈఎస్టి ఇన్నోవేషన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్



టైమ్స్ ఆఫ్ వార్త- శంకర్పల్లి:

సెప్టెంబర్ 22 ఆంధ్రప్రదేశ్ లోని భారతీయ ఇంజినీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ వారు శంకర్పల్లి పట్టణానికి చెందిన బారాది లావణ్యకు సోమవారం హైదరాబాద్ లో డాక్టరేట్ అందజేసింది. గణిత శాస్త్రంలో ఆమె సమర్పించిన ఫినైట్ ఎలిమెంట్ అనాలిసిస్ ఆఫ్ కన్వెక్టివ్ హీట్ అండ్ మాస్ ట్రాన్ ఫర్ ఆఫ్ కాపర్ ఆక్సైడ్ - వాటర్ నానోఫ్లూయిడ్ త్రూ ఛానెల్స్ విత్ గ్రూవ్ అనే పరిశోధనాత్మక గ్రంథానికి డాక్టరేట్ ప్రకటించారు. ప్రస్తుతం ఆమె బేగంపేటలో సెంట్. ఫ్రాన్సిస్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీలో గణిత శాస్త్ర లెక్చరర్ గా విధులు నిర్వర్తిస్తుండగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.

## మలయాళీలకు ఓనం పండుగ శుభాకాంక్షలు...




### మలయాళీ సోదరులకు, ప్రభుత్వ పరంగా అండగా ఉంటాం.. టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

మలయాళీల రాష్ట్ర పండుగ ఓనం. ఈ పండుగను కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న మలయాళీలు నవోదయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి పి సి సి ఉపాధ్యక్షులు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వారికి పండుగ శుభాకాంక్షలు అభినందనలు తెలియ జేశారు. దేశంలో అత్యధిక అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కేరళ అని అలాంటి విద్యాధికులు ప్రపంచ వ్యాప్తంగా తమ సేవలను అందించడం అభినంద నీయమన్నారు. మలయాళీలు ఎక్కడికి వెళ్లినా అక్కడ స్థానికులతో సోదర భావంతో మెలగడం వారితో కలిసి పోవడం మంచి పరిణామం అన్నారు. కూకట్ పల్లి లోనే కాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడ నివసిస్తున్న మలయాళీ సోదరులకు, ప్రభుత్వ పరంగా ఎలాంటి అవసరం వచ్చినా వారికి సహాయ సహకారాలు అందిం చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందన్నారు. కేరళ వాసులు ఎక్కడికి వెళ్లినా వారి సంస్కృతిని కాపాడు కుంటూ ఉండటం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా మలయాళీ మహిళలు నిర్వహించిన ఆట పాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి. కార్య క్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్ బాబు, మేఘనాథ్,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్ అకాల మరణం..

### ప్రేమ్ కుమార్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన రాజేశ్వర్ రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు స్వాతి ముదిరాజ్ మామ ప్రేమ్ కుమార్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైనారు, స్థానిక నాయకుల ద్వారా విషయం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు చివరి చూపు చూసేందుకు ఫతేనగర్ లోని స్మశాన వాటికకు చేరుకుని అంత క్రియలో పాల్గొన్నారు. ప్రేమ్ కుమార్ పార్థివ దేహానికి రాజేశ్వరరావు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరా మర్శించి ప్రేమ్ కుమార్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు...

# ప్రారంభం అయిన శరన్నవరాత్రి వేడుకలు

### 9 రోజులు 10రూపాలలో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణాలు,గ్రామాల్లో సోమవారం శరన్నవరాత్రి వేడుకల సందర్భంగా అమ్మవారి విగ్రహాలను నెలకొల్పి,పూజలు ప్రారంభించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజులు అమ్మవారికి పూజలు నిర్వహించడం జరుగుతుంది. అమ్మవారు తొమ్మిది రోజులలో పది రూపాలతో భక్తులకు దర్శన మిస్తారు. మొదటిరోజు స్వర్ణ కవచ అలంకృత కనకదుర్గ అమ్మవారిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. కాగా అమ్మవారి మండపాలను నిర్వాహకులు శోభాయ సుందరంగా అలకరించి,విద్యుద్దీపాలతో మండపాలను ఆకట్టుకునేలా ముస్తాబు చేశారు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన సమీపంలో దసరా ఉత్సవాల సందర్భంగా సోమవారం నవరాత్రి మొదటి రోజు దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠ , పూజ కార్యక్రమంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, శ్రీవాణి దంపతులు, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు భాగ్యలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహణ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు గోవర్ధనగిరి అనంతచార్యులు ఏరియా జిఎం రాధాకృష్ణ దంపతులకు, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు దంపతులకు శుభాశీస్సులు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, దుర్గ మాత ఆశీస్సులు ఎల్లవేళలా సింగరేణి ఉద్యోగులు , వారి కుటుంబ సభ్యులు , పట్టణ ప్రజలపై ఉండాలని కోరుకున్నారు. గత 56 సంవత్సరాలుగా దేవి నవరాత్రులను సింగరేణి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తునామని,భక్తులందరూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకొని,అమ్మవారి కృపకు పాత్రులు కావలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ, సంస్థ లక్ష్యాలతో కూడిన ఉత్పత్తిని సాధిస్తూ, ప్రగతిపథంలో నడిపి,సంస్థ అభివృద్ధికి పాటు పడాలన్నారు. అదేవిధంగా పట్టణంలోని ఒకటవ జోన్, పోస్ట్ ఆఫీస్ ఏరియాలో శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

## నాలా పనులు పూర్తి చేయండి

### లేదంటే మునిసిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం...

### ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని నాలా రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయకుండా జి హెచ్ ఏం సి అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించడం తగదని ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ తో కలిసి డివిజన్ పరిధిలోని సఫ్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లో నాలాను పరిశీలించారు. నాలా పక్కనే ఉన్న ఇల్లు కూలిపోవడంతో దానిని కూడా పరిశీలించారు. వరుసగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, నాలాల పక్కన ఉన్న ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసినా అధికారులు పనులను మాత్రం మూడేళ్లయిన పూర్తి చేయకపోవడంపై మండిపడ్డారు. నాలాను కబ్జా చేస్తున్న అధికారులు చూస్తూ ఊరుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు వెంటనే ఖబ్జాలకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నిధులున్నా పనులు చేయకపోగా నాలా స్థలాలు ఖబ్జా అవుతుంటే కూడా పట్టించుకోకపోవడం ఏమిటని ఇరిగేషన్ అధికారులను ప్రశ్నించారు. వెంటనే కబ్జాదారులపై కేసులు నమోదు ఆదేశించారు. జోనల్ కమీషనర్ కలిసిన ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాలా నిర్మాణ పనులను పూర్తి చేయకపోతే వచ్చే నెల 10 న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. జోనల్ కమిషనర్ కలిసి నియోజక వర్గంలో నెలకొన్న సమస్యలను గత ప్రభుత్వం హయాంలో పనులను, నిధులను మంజూరు చేసినా ఇంతవరకు పనులను పూర్తి చేయడం లేదని తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అల్లాపూర్ డివిజన్, బాలాజీనగర్ డివిజన్, బాలనగర్, ఫతే నగర్ డివిజన్లలో నాలా రిటైనింగ్ వాల్ పనులను వెంటనే చేపట్టాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం విడాలని అన్నారు. పలువురు కాలనీ వాసులతో ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలపై జోనల్ కమిషనర్ తో చర్చించారు..

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఏఐఎస్బి విద్యార్థి సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో లక్షెట్టిపేట బిసి వసతి గృహం, బెల్లంపల్లి ఎస్సి వసతి గృహాల విద్యార్థుల సంక్షేమంలో నిర్లక్ష్యం వహిస్తున్న వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. చెన్నూరు పట్టణానికి చెందిన కౌట్ల సతీష్ చెన్నూరు మున్సిపల్ పరిధిలోని తన ఇంటికి ఇంటి పన్ను అధికంగా వస్తుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామస్తులు తమ గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం టేకుమట్ల గ్రామానికి చెందిన మహమ్మద్ రసూల్ బి తన భర్త మరణించారని, తన పిల్లలు తన పోషణ చూసుకోవడం లేదని, ఈ విషయమై తనకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామానికి చెందిన పెంద్రం యశ్వంత్ రావు తాను దివ్యాంగుడను అని, గత 10 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం బుద్ధిపల్లి గ్రామానికి చెందిన ఐరగడ్డ దేవమ్మ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట మార్చి పట్టా పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం గోపాల్ నాగారం గ్రామానికి చెందిన గాజుల తిరుపతి, గాజుల వెంకటేశం, గాజుల రవి తమ తండ్రి పేరిట తాండూర్ గ్రామ శివారులో గల భూమి రెవెన్యూ రికార్డులలో ఇతరుల పేరుట చూపుతోందని, ఈ పొరపాటుని సవరించి తమ పేరిట మార్చాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం బూదకలాన్ గ్రామానికి చెందిన రైతులు తమ చేనులోనికి వెళ్లడానికి దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
23-09-2025
6

# మాజీ డిఎస్పి నళిని పరామర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

- ఆరోగ్య సమస్యల పై ఆరా
- యోగాను నమ్ముకున్న కుటుంబం, ఆయుర్వేద మందులు వాడుతున్న అన్న నళిని
- మాజీ డి.ఎస్.పి ఆరోగ్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చిన కలెక్టర్
- సర్వీస్ నిబంధనల సడలింపుపై ప్రభుత్వానికి నివేదిక పంపిస్తానన్న కలెక్టర్





**టైమ్స్ ఆఫ్ వార్త: యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ఉద్యమ సమయంలో తన డిఎస్పి ఉద్యోగానికి రాజీనామా చేసిన నళిని ఆరోగ్య పరిస్థితి రోమా సైడ్ ఆర్థరైటిస్ వ్యాధితో తీవ్రంగా ఇబ్బందులకు గురవుతూ, ఆందోళనకరంగా ఉండటంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కిషోర్ నగర్ లో ఉన్న ఆమె స్వగృహానికి వెళ్లి పరామర్శించారు, కుటుంబ సభ్యులకి అడిగి ఆమె ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. స్వయాన జిల్లా కలెక్టర్ మాజీ డిఎస్ పి నళినితో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ డి ఎస్ పిని కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. తాను ఏన్నో రోజుల నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉన్నానని కలెక్టర్ హనుమంతరావు తో తెలిపారు. తాను ఆయుర్వేదిక్ పతాంజలి మందులను వాడుతున్నానని ప్రస్తుతం తన ఆరోగ్య పరిస్థితి మెరుగౌతున్నదని నళిని కలెక్టర్ తో వివరించారు. తాము యోగాను నమ్ముకున్న కుటుంబమని నళిని తెలిపినట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆమెతో మాట్లాడుతూ ఆమె ఆరోగ్య స్థితిగతులపై, అయ్యే ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహాయానికి అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న విషయాన్ని కలెక్టర్ నళిని తో వివరించినట్లు తెలిపారు. అల్లోపతి మందులు తనకు ముందునుంచి పడకపోవడంతో ఆయుర్వేద పతంజలి మందులను వాడటం వల్ల ఉపశమనం కలుగుతున్నదని కలెక్టర్ తో ఆమె తెలిపారు. ఆరోగ్య పరిస్థితులు బాగుండాలని, ప్రభుత్వం నుండి వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆమెకు హామీ ఇచ్చారు. సర్వీస్ సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వ ఉద్యోగుల సంబంధించిన నిబంధనల మేరకు త్వరలోనే పరిష్కరిస్తామన్న సీఎం సందేశాన్ని నళినికి తెలియజేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు వివరించారు.

# కోలేటి మృతికి పలువురు నివాళులు.



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలేటి వెంకటేశ్వర్లు మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు పార్థివ దేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంభం వీరభద్రం, మండల టిడిపి అధ్యక్షులు తేలు కుంట శ్రీనివాసరావు, మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలస్యం బసవయ్య, కాంద్ర పిచ్చయ్య, బొర్రా ప్రసాదరావు, సిపిఎం డివిజన్ నాయకులు ఆలస్యం రవి ,తోటకూర వెంకట నరసయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, టిఆర్ఎస్ నాయకులు అంబటి వెంకటి,బిజెపి నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ నాయకులు కోలేటి నాగేశ్వరరావు,గ్రామ సిపిఎం కార్యదర్శి రౌతు అప్పారావు, గ్రామ టిడిపి అధ్యక్షులు ఏటుకూరి రవి,కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వెంకటేశ్వరరావు, వెచ్చ మంగపతి రావు,ఆలస్యం శ్రీనివాసరావు, కోలేటి పెద్ద బ్రహ్మం, ఎల్లంపల్లి సతీష్ ,గురజాల జయ, కందిమల్ల రామారావు, బైరు వెంకటేశ్వర్లు, అనగాని మంగయ్య,కోలేటి హనుమంతరావు, కోలేటి పురుషోత్తం తదితరులు ఉన్నారు .

# మెడిసిన్ సీటు సాధించిన మనీషాకు ఆర్థిక చేయూతనిచ్చిన నన్నక

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



తొలి రౌండ్ లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన పాతర్లపాడు గ్రామా నికి చెందిన గార్లపాటి మనీషాకు నన్నక శ్రీనివాసరావు యూనివర్సిటీ అలాటు మెంట్ ఆర్డర్ కాపీ డౌన్లోడ్ నిమిత్తం రూ. 12వేల ఆర్థిక చేయూతనిచ్చారు. రెక్కాడి తే డొక్కాడని కుటుంబం లో జన్మించి ప్రభుత్వ గురుకుల పాఠశాలలలో చదివి వైద్య విద్యలో సీటు సాధించిన మనీషా ను నన్నక అభినందించారు. మునుముందు మంచి వైద్యు రాలిగా పేరు తెచ్చుకోవాలని నన్నక శ్రీనివాసరావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నన్నక శ్రీనివాసరావు తల్లిదండ్రులు నన్నక లక్ష్మయ్య,రంగమ్మ,భార్య పుష్పలత్ లు పాల్గొన్నారు.

# కేజీబీవీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండిది

**టీయుసిఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షుడు వనమాల కృష్ణ**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



కేజీబీవీ నాన్ టీచింగ్ కార్మికుల కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, తదితర డిమాండ్లపై చలో హైదరాబాద్ ఎస్పిడి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమా నికి పిలుపునిచ్చారు. కానీ ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి రేవంత్ రెడ్డి సర్కార్ పోలీసులతో అరెస్టులు చేయడాన్నీ ఆల్ ఇండియా ఉ పాధ్యక్షుడు వనమాల కృష్ణ తీవ్రంగా ఖండించారు. మహిళలు అని చూడకుండా అర్ధరాత్రి నుంచే నాన్ టీచింగ్ మహిళా వర్కర్స్, టియుసిఐ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా నిజామాబాద్, అదిలాబాద్, నిర్మల్, నారాయణపేట్, పెద్దపల్లి, సూర్యపేట, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్ జిల్లాలో అక్రమంగా అరెస్టు చేసి నేటి ఎస్పీడీ కార్యక్రమన్నీ విఫలం చేయడానికెనని స్పష్టమవుతుందన్నారు. ఈ ధర్నాను అడ్డుకోవడం అంటే రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో పోలీసులతో పాలన సాగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలతోపాటు ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు, మాట్లాడే హక్కు, పోరాడే హక్కులను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన కేజీబీవీ టి.యు.సి.ఐ నాయకులను బేసరత్తుగా విడుదల చేయాలని నెలసరి వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించాలని, ఇతర డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎస్ఐ వీరేందర్ ను సన్మానించిన నాగులవంచ గ్రామస్తులు



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని ఎస్ఐ వీరేందర్ ను మండల పరిధిలోని నాగులవంచ గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులుఆలస్యం బసవయ్య,బిజెపి మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వరరావు, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షులు ఎల్లంపల్లి అప్పారావు, ఆదర్శ రైతు కిలారి చంద్రయ్య, యాదవ సంఘం అధ్యక్షులు ఇమ్మడి కాశయ్య, గ్రామస్తులు తోట శేషయ్య ,తోట వెంకటరావు తదితరులు ఉన్నారు.

# మూడు ట్రాక్టర్లు సీజ్..



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

మండల పరిధిలోని పందిళ్ళపల్లిలో గంధసిరి మున్నేటి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 03 ట్రాక్టర్లను చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వీరేందర్ తన సిబ్బందితో కలిసి తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి వారిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఓ ప్రకటనలో ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేరడలో సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ.



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన వంకాయలపాటి మమత కు 31,500/ వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును ఆమెకు అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ నాయకులు చెవుల తిరుపతిరావు, గ్రామ పెద్దలు వంకాయలపాటి గోవిందయ్య, అలిశ్వం నాగేశ్వరరావు, వంకాయలపాటి నరసయ్య, సిపిఐ గ్రామ నాయకులు మట్టా రవి తదితరులు ఉన్నారు.

# మనీషాకు ఘన సత్కారం



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయానికి చెందిన విద్యార్థిని గార్లపాటి మనీషా తొలి రౌండ్ లోనే ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. మనీషా శ్రీ ఆదర్శ విద్యాలయం విద్యార్థి కావటంతో పాఠశాలలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆమెను శాలువా,మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆమె మున్ముందు ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ సూచించారు. ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి ప్రభుత్వ కళాశాలలో మొదటి కౌన్సిలింగ్ లోనే ఉచిత సీటు లభించటం గర్వకారణమన్నారు. వైద్య విద్యలో రాణించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని బోడేపూడి కిరణ్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, రేణుక, పార్వతి, సురేష్, కిరణ్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించిన సహాయ వ్యవసాయ సంచాలకులు.



**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

సోమవారం రోజున సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చింతకాని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జగన్నాథపురం, కోదుమురు సబ్ సెంటర్ లో యూరియా పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఎస్ విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులందరూ కూడా యూరియాను పంటకు తగిన మోతాదులోనే యూరియాని వాడగలరని మోతాదుకు మించి వాడటం వలన అధిక తెగుళ్లు మరియు చీడపీడలు రావడం జరుగుతుందని ఎవరు కూడా యాసంగి మొక్కజొన్నకు నిలవ చేయరాదని రైతులను కోరడం జరిగింది. నానో యూరియా కలుగు లాభాలను రైతులకు వివరించడం జరిగింది మండలానికి కావలసిన యూరియా అందుబాటులో ఉందని రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస , సొసైటీ సీఈఓ మారగాని శ్రీనివాసరావు,వ్యవసాయ విస్తీర్ణాధికారులు రాము,తేజ,అయోష ,కార్తీక్,రైతులు పాల్గొనడం జరిగింది.

# జిఎస్టీనీ గబ్బర్ ట్యాక్స్ అన్న ప్రతిపక్షాలు జీఎస్టీ పై నోరు కలపడం లేదు

**జి ఎస్ టి తగ్గింపు పేద,మధ్య తరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెరిగింది**

**ట్రంప్ పెంచిన 50 శాతం సుంకాలు భారత్ ను బలహీన పరచ లేదు**

**భారత్ స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేధాం**

**ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు**



**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి**

ఒకే దేశం ఒకే టాక్సీ పేరుతో దేశ అభివృద్ధి సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన జి ఎస్ టి ని గబ్బర్ సింగ్ ట్యాక్స్ అని గగ్గోలు పెట్టిన ప్రత్యక్ష పార్టీలు జీఎస్టీ తగ్గిపు పై ఎందుకు నోరు మెదపడం లేదని బిజెపి పార్టీ మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు విమర్శించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం ఆయనకేంద్ర ప్రభుత్వము దేశవ్యాప్తంగా జీఎస్టీ తగ్గింపు అమలు నీటినుండి కావడంతో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో వర్తకులతో కలిసి జిఎస్టీ ప్రయోజనాలు, లాభాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు,ఎమ్మెల్సీ యాదిరెడ్డి, రాష్ట్ర నాయకులు బూర నర్సయ్య గౌడ్, గూడూరు నారాయణరెడ్డి,వేముల అశోక్, జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలు పన్ను విధానంలో సరళీకృత మార్పులు చేస్తూ ముందుకు వెళుతున్నాయని తెలిపారు. మనదేశంలో ఆర్థిక విధానాలు మార్పు కోసం చేస్తున్న ప్రయత్నాలు ప్రజలలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నూతన జీఎస్టీ తగ్గింపు అమల్లోకి రావడంతో పేద మధ్యతరగతి విద్యార్థులకు రైతులకు ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని వివరించారు. విదేశీ వస్తువులు వద్దు... స్వదేశీ వస్తువులను ముద్దు అంటూ మనదేశం ఉత్పత్తులను వాడు ఎందుకు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్లోబల్ నినాదంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు పోతుందని గుర్తు చేశారు. విదేశీ వస్తువుల వినియోగం ద్వారా 60 శాతం టాక్సీ రూపంలో విదేశాలకు లాభం చేకూరుతుందని స్వదేశీ వస్తువులను ప్రోత్సహిస్తే దేశం మరింత ఆర్థికంగా బలపడి ముందుకు పోతుందని అన్నారు. ఎన్ని సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంపు పెంచుకున్న భారతదేశాన్ని ఆయన ఏం చేయలేరని భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉన్నదని ఆయన అన్నారు. చైనా శ్రీలంక, నేపాల్,లాంటి దేశాల ఆర్థికంగా కొల్లగొట్టిందని ఆయన గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక విధానాలతో లక్షల మంది టాక్స్ లను చేస్తున్నారని, జీఎస్టీ తగ్గింపుతో ఎంతోమంది జి ఎస్ టి తగ్గింపుతో కొనుగోలు శక్తి పెరిగే అవకాశం ఉందన్నారు. బిజెపి ప్రభుత్వంలో జరిగే దేశ ప్రగతిని ఆయన వివరించారు. జీఎస్టీ తగ్గింపుతో దసరా, దీపావళి పండుగ ముందే రావడం తో హార్షం వెలిబుస్తున్నారని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఒకప్పుడు స్వదేశీ హైండ్లూం వస్త్రాలు నాణ్యమైన ఉత్పత్తులను ఉపయోగించే వారమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు నారాయణ రెడ్డి. సీనియర్ నాయకులు సి ఎన్ ఆర్, పాశం భాస్కర్, రత్న పురం శ్రీశైలం, రచ్చ శ్రీనివాస్, అచ్చయ్య, మాయ దశరథ, మోహన్ రెడ్డి, కోటి, భరద్వాజ్, నందు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
23-09-2025



# గ్రామపంచాయతీ కార్మికుల పోరు బాట

- సిఐటియు ఆధ్వర్యంలో డిపిఓ కార్యాలయంలో ఆందోళన చేసిన జీపీ కార్మికులు చంద్రశేఖర్ మద్దతు
- ఇబ్బందులకు గురి అవుతున్న గ్రామపంచాయతీ కార్మికులు
- పెద్దల పండుగ చేయాలంటే ఇబ్బందులు పడ్డాం
- ముందు బతుకమ్మ,, దసరా పండుగలు ఎలా చేసుకోవాలి
- ఆవేదన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు



టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

చాలీచాలని వేతనాలతో ఎవరు చేయని, చేయలేని పనులైన మల, మూత్ర విసర్జనాలు చేసే మోరీలను డ్రైనేజీలను శుభ్రం చేస్తున్న గ్రామపంచాయతీల బాధలు వర్ణనాతీతం. మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం సిఐటియు జిల్లా అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ తో కలిసి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఏసీలలో కూర్చొని విధులు నిర్వహించే అధికారులకు గత ప్రభుత్వంలో 15, 20 రోజులు ఆలస్యంగా వేతనాలు వేస్తేనే వారు గగ్గోలు పెట్టారు. అలాంటిది చాలే చాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తే వారు ఎలా కుటుంబాలను పోషించుకుంటారని సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ అన్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేస్తుండగా కామారెడ్డి డి ఎల్ పి ఓ ,శ్రీనివాస్ అక్కడికి వచ్చి ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన తర్వాతనే ఇస్తాం మీరు ఏం చేసినా లాభం లేదు మీరేం చేసుకుంటారో చేసుకోండి అని కార్మికులను దురుసుగా మాట్లాడారు. ఎంపీ వలన పిలిపిస్తాం మాట్లాడతాం, పై అధికారులకు సమాచారాన్ని అందిస్తామని చెప్పడంతో కార్మికులు ఆగ్రహానికి గురయ్యారు. పోలీసులు వచ్చి ఇక్కడ ఆందోళన చేయవద్దని కార్యాలయం బయటనే ఆందోళన చేయాలని ఐదుగురు వచ్చి మాత్రమే అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని అనడంతో సిఐటియు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ ,మాట్లాడుతూ రాజకీయ నాయకులు మాత్రం ఎక్కడికైనా వచ్చే ఏమైనా మాట్లాడొచ్చా అని, ఎవరు చేయలేని విధులను ఈ గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్నారని, అలాంటి కార్మికుల పట్ల అధికారులు దొరుకుగా ప్రవర్తించడం దురుసుగా సమాధానం చెప్పటం ఏమిటన్నారు. దీంతో పోలీసులకు కార్మికుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఎస్సీ ఎస్టీ బీసీలు కావడంతోనే వారి పట్ల అధికారుల చిన్న చూపు చూస్తున్నారన్నారు. ముందు బతుకమ్మ పండుగ దసరా పండుగ ఉందని వాటికి మేము ఎలా ఖర్చులు చేసుకోవాలి డబ్బులు ఎక్కడినుండి తెచ్చుకోవాలి అని కార్మికులు పేర్కొంటున్నారు ఒక నెల వేతనమైన ఈ నెల ఇవ్వాలన్నారు.జిల్లా పంచాయతీ అధికారి వచ్చే వరకు ఇక్కడ నుంచి మేము లేచేది లేదని కార్మికులు బిస్మించుకొని కూర్చోవడంతో అక్కడికి వచ్చిన జిల్లా అధికారి మురళి మాట్లాడుతూ టాక్సులు వసూలు చేసుకుని వేతనాలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 32 జిల్లాలలో పరిస్థితి ఇలాగే ఉందని రాష్ట్రమంతటా వచ్చిన సమయంలోనే కామారెడ్డి జిల్లాకు వస్తాయని, అంతవరకు ఓపిక పట్టాలన్నారు. కోసం వెళ్తే ప్రజలు తిరగబడుతున్నారని కార్మికుల పేర్కొనడంతో ఒక నెల వేతనం ఈ నెల 28 వరకు ఇప్పిస్తానని కార్మికులకు మాట ఇచ్చారు. దీంతో కార్మికులు జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం ఇచ్చే వెనుతిరిగారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాల్ నర్సు కార్యదర్శి శ్యామ్ ఉపాధ్యక్షులు అంజవ్వ బాల్నర్సు దత్తురామ్ సత్తూరి స్వామి ,రవి రాజయ్య నగర్ రామారెడ్డి మాచ రెడ్డి పాల్వంచ, బిక్కనూర్ బీబీపేట్ ,దోమకొండ లింగంపేట్ తాడ్వాయి గాంధారి మండలాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు దేశయ్ పేట్ జయ హనుమాన్లు మృతి..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జాయ్ హన్మాండ్లు విలేఖరి జీవిత గాథ.నేటి తరానికి బహుశా ఆయన పేరు అంతగా పరిచయం లేకపోయినా, 197080 దశకంలో జాయ్ హన్మాండ్లు అంటేనే పత్రికా లోకానికి గౌరవం, అంకితభావం, నిజాయితీ గుర్తొచ్చేవి. ఈ రోజు 75 ఏళ్ల వయసులో తుదిశ్వాస విడిచిన ఆయన పత్రికా రంగానికి చేసిన సేవలు మరువలేనివి.జాయ్ హన్మాండ్లు ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరమైన భవిష్యత్తు ఉన్నప్పటికీ, తన హృదయానికి దగ్గరైన విలేఖరి వృత్తిని ఎంచు కున్నారు. ఆ కాలంలో మామగారి ప్రేరణతోనే ఆయన ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలి కలం పట్టారు. నిజాన్ని వెలుగులోకి తేవడం, సమాజ సమస్యలను అధికారుల ముందు ంచడం, వెనుకబడిన వర్గాల కష్టాలనుపత్రికల్లో రాయడం ఆయన జీవిత ధ్యేయంగా మారింది. అనేక పత్రికల్లో ఆయన పనిచేశారు. ప్రతి పత్రికలోనూ తనదైన ముద్ర వేశారు. ఆ రోజుల్లో సాంకేతిక సౌకర్యాలు లేని సమయంలోనూ కష్టపడి సమాచారాన్ని సేకరించి, స్పష్టమైన శైలిలో ప్రజల ముందుకు తీసుకురావడంలో ఆయనకున్న కృషి విశేషం. ఆయన రాసిన వ్యాసాలు కేవలం వార్తలు మాత్రమే కాదు, సమాజానికి మార్గదర్శకాలు.సాధారణ జీవనం గడిపిన జాయ్ హన్మాండ్లు విలేఖరి వృత్తిని వాణిజ్యకరంగా కాకుండా బాధ్యతగా తీసుకున్నారు. పత్రికా రంగంలో కొత్తగా అడుగుపెట్టిన అనేక మంది యువ విలేఖరులను ప్రోత్సహించి,మార్గనిర్దేశనం చేశారు.ఈ రోజు ఆయన లేరన్న వార్త పత్రికా రంగానికి తీరని లోటు.ఆయన జీవిత గాథ, ఆత్మ నిబ్బరం ఈ తరం జర్నలిస్టులకు ఆదర్శం.జాయ్ హన్మాండ్లు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిద్దాం.

# కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం పాల్గొన్న ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం లోనికోటగిరి, పోతంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమాన్ని ధ్యేయంగాపెట్టుకొనిపనిచేస్తోందని తెలిపారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ సారథ్యంలో రాష్ట్రంలో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని వివరించారు. ఇంటికి చేరేలా చేయడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు ఒకే తాటిపై నడిచినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. కొత్తవారు పాతవారు అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగితేనే ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుచు కోవచ్చని అన్నారు.ఇకపుడు ప్రతి గ్రామం, ప్రతి వాడలో కాంగ్రెస్ శక్తిని చాటిచెప్పే విధంగా ప్రజలకు చేరువ కావాలని సూచించారు. పార్టీ పథకాలను మాత్రమే కాకుండా ప్రభుత్వ నిర్ణయాలను సైతం సక్రమంగా వివరించి,ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. “కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసినప్పుడు కాంగ్రెస్ తిరిగి ప్రజల హృదయాల్లో స్థానం సంపాదిస్తుంది. అదే మన లక్ష్యం కావాలి,” అని కాసుల బాలరాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మెన్ హన్మంతు , పోతంగల్ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ , కోటగిరి మండల అధ్యక్షులు షహీద్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి కొట్టం మనోహర్ , గంధపు పవన్ , కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖలేక్ , జిల్లా యువజన అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి , సాయిలు , మన్సూర్ , రాజు, దత్తు , ధన్ రాజ్ ,తయ్యబ్ ,ఖాదర్ ,వీరేశం , తదితరులు నాయకులూ పాల్గొన్నారూ.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్తినారి స్వశక్తి, పరివార్ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

బిక్కనూర్ మండల కేంద్రంలో వివిధ గ్రామాల్లో .రామేశ్వర్ పల్లి, ఈస్సన్నపల్లి, కాచాపూర్ ఆమ్ సెంటర్ లో లో, స్వస్తినారి స్వశక్తి పరివార్, కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం , కంటి వైద్యఅధికారి రవీందర్, కంటి సమస్యలున్న 37 మంది కి వైద్య పరీక్షలు జరిపి అవసరమైన వారికి మందులు, మరియు అద్దాలను సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్, హేమిమా ఆధ్వర్యంలో డాక్టర్, దివ్య, ఆర్ బి ఎస్ కే, డాక్టర్, మనోజ్, డాక్టర్, సాధన,కాచాపూర్ లో ఎం ఎల్ హెచ్ పి, పూజ, శ్యామల, రామేశ్వర్ పల్లెలో డాక్టర్, అనిత, మాధవి, ఈస్సన్నపల్లిలో ఎం ఎల్ హెచ్ పి, ప్రశాంత్, యశోద, సూపర్వైజర్ రాజమణి, నర్సింగ్ ఆఫీసర్ హరిత, కవిత, కుమారి , ఆశా కార్యకర్తలు, ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ తదితరులు ఈక్యాంపును విజయవంతంగా నిర్వహించారు.

# తహసిల్దార్‌ని కలిసిన రేషన్ డీలర్ల సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నూతనంగా వచ్చిన తహసిల్దార్ ని రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు వంకాయలపాటి లచ్చయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసినచింతకాని మండల రేషన్ డీలర్స్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఏకవీర, జగదీష్ లు పాల్గొన్నారు.

# చింతకాని ఎస్ఐని కలిసిన టిఆర్ఎస్ మండల నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని ఎస్ ఐ బాధ్యతలు స్వీకరించిన వీరేందర్ ని టి ఆర్ ఎస్ మండలనాయకత్వం శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టి ఆర్ ఎస్ జిల్లా మంకెన రమేష్, మండల కార్యదర్శి బొడ్డు వెంకట్రామయ్య,మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హన్మంతరావు నాయకులు సామినేని అప్పారావు,కన్నెబోయిన కుటుంబరావు,చాట్ల సురేష్,నన్నక కోటయ్య,షేక్ జానిమియా, యువజన విభాగం మండల అధ్యక్షులు పిన్నెల్లి శ్రీనివాస్ ,ఆళ్ళ పానకలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వ్యక్తుల పైన కేసు నమోదు

**చింతకాని ఎస్ఐ వీరేంద్ర.**




టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

జగన్నాధపురం రైతు వేదిక ముందు ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వ్యక్తుల పైన కేసు నమోదు. జగన్నాథం గ్రామ రైతు వేదిక వద్ద యురియా డిస్ట్రిబ్యూషన్ జరుగుతుండగా పందిలపల్లి గ్రామానికి చెందిన చెల్లా వెంకటేశ్వర్ రెడ్డి తన గ్రామంలో దుర్గామాత ప్రతిష్ట కోసం తెచ్చుకున్న బ్యాండ్ మేళం రైతు వేదిక వద్దకు రాగానే అక్కడున్న రైతులను చూసి అత్యుత్సాహంతో అతను బ్యాండ్ మేళం వాయించమనగా వారు రోడ్డు మీద వచ్చి వాయించగా అక్కడ ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీనిపై వారు వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఇక్కడ యూరియా డిస్ట్రిబ్యూషన్ కు రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు అని చింతకాని ఎస్ఐ వీరేంద్ర తెలిపారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ కనక దుర్గాదేవి అమ్మవారు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో కొలువుదిరిన శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు సోమవారం నాడు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా(శైలపుత్రి) భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈరోజు ప్రారంభమైన శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ రెండోతేదీవరకుకొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు. బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర్ కాలనీ శ్రీ కనక దుర్గా దేవి ఆలయం తో పాటు సరస్వతి ఆలయం, శ్రీ కోట దుర్గమ్మ ఆలయం,సంతోషిమాత ఆలయాలలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ఉదయాన్నే అమ్మవారి మూలవిరట్టుకు జలాభిషేకం,పంచామృతాభిషేకం, చేపట్టి అందంగా అలంకరించి, అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించి,ధూప,దీప,నైవేద్యాలు సమర్పించి,హారతులు ఇచ్చారు. ఒడిబియ్యం సమర్పించారు. అనంతరం యజ్ఞం నిర్వహించారు శ్రీ కనక దుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు మామిళ్ల రాజు ఆర్థిక సౌజన్యంతో మధ్యాహ్నం భక్తులకు, భవానీ మాల ధరించిన దీక్ష స్వాములకు,అన్న ప్రసాదం వితరణ చేశారు. సాయంత్రం పుష్పాభిషేకం చేపట్టి సామూహిక లలిత, విష్ణు,సహస్రనామం చేపట్టారు. అనంతరంమహిళలచే దాండియా కోలాటం ఆటలు ఆడించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు,కాలనీవాసులు,అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## భవాని దీక్ష మాలధారణ చేసిన భక్తులు...

శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని యువతి యువకులు భక్తులు భవాని దీక్ష మాలధారణ చేపట్టారు. 11 రోజులపాటు ఉదయం, సాయంత్రం,నిష్ఠగా పూజ చేసి, ఒక పూట భోజనం చేసి,ఉదయం సాయంత్రంపాలుపండ్లుస్వీకరించి,అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలుచుకుంటారు.గాయత్రి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సుదర్శన దండి కాశీ స్వామీజీ మహారాజ్ ఆధ్వర్యంలో భక్తులు దీక్షను స్వీకరించారు.వందల సంఖ్యలో భక్తులు భవాని మాల ధరించారు. అమ్మవారి నామస్మరణతో,భక్తి గీతాలతో ఆలయప్రాంగణాలు మారుమోగాయి.

## మండపాలకు చేరుకున్న అమ్మవారు...



శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఏర్పాటు చేసుకున్న మండపాల వద్దకు అమ్మవార్లు చేరుకున్నారు మంగళ హారతులతో ట్రాక్టర్ లపై ఊరేగింపుగా బాజా భజంత్రీలతో ఆనందభర్త వాతావరణం లో నృత్యాలు చేస్తూ అమ్మవారిని మండపం వద్దకుతీసుకువచ్చారు.

అమ్మవారిని ప్రతిష్ఠించి నవదిన నవరాత్రులుఅత్యంతభక్తిశ్రద్ధలతో పూజించి అనంతరం చెరువులో నిమజ్జనంచేస్తారు.ఈకార్యక్రమంలో భవాని మాల ధరించినభక్తులు యువతి

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# "డాక్టర్ కాసర్ల నరేష్ రావుకు జాతీయస్థాయి కాళోజి పురస్కారం"

- ప్రముఖుల చేతుల మీదుగా రవీంద్ర భారతిలో పురస్కారం అందజేత
- కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా కాసర్ల మేటి
- కథలు, కవితలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దిశగా ప్రోత్సాహం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నిజామాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ కవి, వ్యాఖ్యాత డాక్టర్ కాసర్ల నరేశ్ రావు జాతీయస్థాయి "కాళోజీ పురస్కారం" హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో వైద్యుల ఫౌండేషన్ వారి జాతీయ స్థాయి పురస్కారాల సభ సోమవారం రవీంద్రభారతిలో వైభవంగా జరిగింది. సంస్థ ఫౌండర్ మధుకర్ వైద్యుల అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, ప్రముఖ కవి ఏనుగు నరసింహారెడ్డి హాజరయ్యారు. తెలుగు సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలా చారి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం మొదలైన వారి చేతుల మీదుగా ఈ బహుమతులు అందజేశారు. నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం, గడ్కోలు స్వగ్రామంగా కలిగిన డాక్టర్ కాసర్ల, తల్లిదండ్రులు కీర్తిశేషులు కృష్ణా బాయి, కీర్తిశేషులు ప్రహ్లాద రావు, తెలుగు సాహిత్యంలో 32 సంవత్సరాలుగా కవిగా, 10 పుస్తకాలను, రచయితగా ఎన్నో వ్యాసాలను, కథలను రచించారు. వ్యాఖ్యాతగా వేల సభలను నిర్వహించారు. విమర్శకులుగా ఎన్నో పుస్తక సంకలనాలలో, ప్రత్యేక సంచికలలో తమ వ్యాసాలను ప్రచురింపజేశారు. సంపాదకులుగా 20 పుస్తకాలు తీసుకు వచ్చారు. పరిశోధకులుగా నిజామాబాద్ జిల్లా వచన కవిత్వం మీద సాధికార పీహెచ్డీ చేశారు. బాల సాహిత్య వేత్తగా, ఇందూరు జిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షునిగా ఎన్నెన్నో సేవలను నిరంతరం అందిస్తున్న డాక్టర్ కాసర్ల నరేశ్ రావును ఈ కాళోజీ పురస్కారం వరించింది. తెలుగు ఉపాధ్యాయునిగా తాను పనిచేసిన సుద్దులం, గుండారం, సిర్పూర్ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థుల చేత అనేక కథలు, కవితలు, రాయించి జాతీయ అంతర్జాతీయ స్థాయి బహుమతులను విద్యార్థులు అందుకునేలా ప్రోత్సహించడమే కాకుండా వారిచేత పుస్తకాలను సైతం తీసుకువచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేత రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న డాక్టర్ కాసర్ల ప్రస్తుతం మోపాల్ మండలంలోని సిరిపూర్ జరిపిహెచ్ఎస్ హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు. డాక్టర్ కాసర్లకు కాళోజీ పురస్కారం రావడం పట్ల ఇందూరు కవులు, రచయితలు, పలువురు ఉపాధ్యాయులు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## ఎస్ఆర్ఎస్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో రక్తదాన శిబిరం




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఎస్ఎస్ఎల్ డిగ్రీ కళాశాలలో మేరా యువభారత్ ఆధ్వర్యంలో అక్టోబర్1%ర్% నాడు నేషనల్ వాలంటీర్ రక్తదానం డే సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పది ఎందుకంటే ఒక మనిషికి పునర్జన్మని ఇస్తున్నాం, నేటి రోజుల్లో రక్తం చాలా అవసరం ఎందుకంటే బాగా రోడ్ యాక్సిడెంట్లో, సిజరింగ్ డెలివరీ లు అయినప్పుడు ప్రతి ఒక్కరు రక్తం కోల్పోవడం వల్ల రక్తం ఎక్కువగా ఉపయోగపడుతుంది రక్త దాతలు తగ్గిపోతున్నారు. నేటి యువకులత కు అవగాహన లేకపోవడం వల్ల రక్తం దానం చేయడానికి ఎవరు ముందుకు రావడం లేదు మానవ శరీరంలో 120 రోజుల్లో ఎర్ర రక్త కణాలు చనిపోతాయి అదే ఇంకొకరికి ఉపయోగపడే విధంగా రక్తాన్ని దానం చేస్తే అక్కడ మరో మనిషి కి పునర్జన్మను ఇచ్చిన వాళ్ళం అవుతాము యువతరం ముందుకొచ్చి రక్త దానం చేయాలని అన్నారు . కార్యక్రమంలో ఎస్ఎస్ఎల్ కళాశాల ప్రిన్సిపాల్ సుభాష్ గౌడ్ లక్ష్మణ్, అంజయ్య, నాగరాజు మరియు బాన్సువాడ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## శివాలయంలో ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బోధన్ లో వైభవంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో సోమవారం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై అమ్మవారిని ప్రతిష్ఠించారు.ఆలయ ప్రధాన అర్చకులు గణేష్ శర్మ వేద మంత్రోచ్ఛరణలతో శాస్త్రోక్తంగా అమ్మవారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నంద్యాల శ్యామ్,ప్రధాన కార్యదర్శి పవన్,కోశాధికారి సందీప్,ఏసీపీ శ్రీనివాస్,సీఐ వెంకటనారాయణ,అర్చకులు మహేష్,శివ,కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా దుర్గమాత విగ్రహ ప్రతిష్ఠాపన...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

విజయదశమి సందర్భంగా ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేశారు.ఈమేరకు సోమవారం మొదటి రోజు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. సాయంత్రం బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారి విగ్రహాన్ని ఉరేగించి మండపాల వద్ద ప్రతిస్థాపించారు. గ్రామాల్లో ప్రత్యేక షెడ్లు నిర్మాణం చేస్తూ మండపాల వద్ద వివిధ అలంకరణలు చేసారు. దసరా పండుగకు ముందు ప్రతిష్ఠించి శరన్నవరాత్రులలో ప్రత్యే పూజలు చేస్తారు.అనంతరం వినాయకుడి తరహాలో ఊరేగింపు జరిపి నిమజ్జనం చేస్తారు.ఈపూజ కార్యక్రమాలన్నీ ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకుల ఆద్వర్యంలో కొనసాగు తున్నాయి.ఈ మేరకు జాన్కంపేట్ గ్రామంలో దుర్గా మాతను ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు



కావస్తున్నందున ప్రత్యేక పూజా కార్యక్రమాలు,ప్రతీ రోజు యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## హుంసలో ఘనంగా బతుకమ్మ సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



ఒక్కేసి.. పువ్వేసి.. చందమామ.. ఒక్క జాములాయే చందమామ.. రామ రామరామ ఉయ్యాలో... రామనే శ్రీ రామ ఉయ్యాలో అంటూ మహిళల పాటలతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.సాలురా మండలం హుంస గ్రామంలో సోమవారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగురంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలతో తరలివచ్చిన మహిళలు అటలు ఆడుతూ బతుకమ్మలు ఆడారు.చిన్నారులు, మహిళలు కోలాటాల నృత్యాలు ఆక ట్టుకున్నాయి.అనంతరం గ్రామం చివరిలో ఉన్న చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వారితో పాటు తెచ్చుకున్న సద్దులను ఒకరికి ఒకరు పంచుకున్నారు.

## ప్రజావాణికి 89 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 89 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తో పాటు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బంగారు మైసయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన

### తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామ్ చందర్



టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం దుర్కి గ్రామంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు మైసయ్యను సోమవారం నాడు కలిసిన తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకురామచందర్. హైకోర్టు అడ్వకేట్, బహుజన రాష్ట్ర సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు, పుట్ట పద్మారావు,తెలంగాణ బహుజన రాష్ట్ర సోషలిస్ట్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రవి కిషోర్ లు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాల కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని, రోస్టర్ విధానంలో ఇప్పుడు మాలలకు అది చాలా అర్థమైందనిఅందువల్ల మాల సంఘాలను మాల మహానాడు ను ఏకం చేసి ఎస్సీ వర్గీకరణను రద్దు చేసేవిధంగామనకార్యాచరణ మాల సంఘాల అందరినీ ఏకం చేసి జే ఏసీగా ఏర్పడి రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ తో మనం ముందుకు వెళ్దామని మాలల సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ చెరుకు రామచందర్ డివిజన్ మాల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి,మాల మహానాడు జిల్లా నాయకులు బంగారు హరి ప్రసాద్, పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ లో సీటు సాధించిన గ్రామీణ ప్రాంత విద్యార్థి...



టైమ్స్ ఆఫ్ వార్త ౹౹ బాన్సువాడ:

బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజక వర్గంలోని డోంగ్లి గ్రామానికి చెందిన ఆనంద్ పటేల్ కుమారుడు ఆకాష్ పటేల్ నీట్ లో మంచి ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ లో సీటు సాధించాడు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి ఎంబిబిఎస్ లో సీటు సాధించడంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల ప్రోత్సహం, కుటుంబ సభ్యుల సహకారంతో ముందుకు సాగానని, డోంగ్లి ప్రాంతంలో పలు గ్రామాలు కనీసం బస్సు సౌకర్యం కూడా లేదని, ఈ ప్రాంతంలో వైద్యం కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి నెలకొందని, దీంతో కష్టపడి వైద్య వృత్తిని ఎంచుకొని వైద్యునిగా ఈ ప్రాంత వాసులకు సేవలందిస్తానని ఆకాష్ అన్నారు. డోంగ్లి విద్యార్థి ఎంబిబిఎస్ లో సీటు సాధించడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి అభినందించారు.

## 25న బాన్సువాడ ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో బారాసా ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు...




టైమ్స్ ఆఫ్ వార్త ౹౹ బాన్సువాడ:

బారాస రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాల మేరకు ఈనెల 25న బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు బాన్సువాడ నియోజకవర్గం బారాస నాయకులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని ఆడపడుచులు చదివినయం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం బారాస ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే, బాజిరెడ్డి గోవర్ధన్, కామారెడ్డి జిల్లా బారాస అధ్యక్షుడుముజుబుద్దిన్, స్థానిక బారాస నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి,షేక్జుబేర్,నార్ల రత్నకుమార్ గుప్తా, మోచి గణేష్, గాండ్ల తేలి ఉమా మహేష్ కుమార్ తో పాటు బారాస కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## రూపాయలు కోటిన్నరతో పరారైన వ్యాపారి...

టైమ్స్ ఆఫ్ వార్త ౹- బాన్సువాడ:

రూ.కోటిన్నరతో వ్యాపారి పరారయ్యాడు. ఈ ఘటన బాన్సువాడ డివిజన్ పరిధిలోని పిట్లం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.ఉమ్మడి జిల్లాలో ఇటీవల డబ్బులతో వ్యాపారులు ఉడాయిస్తున్న ఘటనలు పెరుగుతున్నాయి. అలాగే మరికొంత మంది ఐపీ పెట్టి ప్రజలకు టోకరా వేస్తున్నారు. పిట్లం మండల కేంద్రంలో బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహించే వ్యక్తిరూ.కోటిన్నరతోఉడాయించాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి . పిట్లంలో ఓ వ్యక్తి కొంతకాలంగా బంగారు ఆభరణాల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. వ్యాపారం, ఇతర అవసరాల నిమిత్తం ఆయన అధిక వడ్డీలకు అప్పులు తెచ్చాడు.ఆయనకు ఇటీవల వ్యాపారంలో నష్టాలు వచ్చాయి. దీంతో ఉన్న డబ్బు, బంగారం తీసుకొని పారిపోయాడు. దీంతో చిట్టీ వ్యాపారులు, అప్పులు ఇచ్చినవారులబోదిబోమంటున్నారు. ఆభరణాలు చేయమని కస్టమర్లు ఇచ్చిన బంగారాన్ని సైతం ఆయన తీసుకొని పారిపోయాడు. దీంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. అయితే దీనిపై పోలీసులకు ఇప్పటి వరకు ఎవరు ఫిర్యాదు చేయలేదని సమాచారం."

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-09-2025
9

# ఆసుపత్రులన్నీ బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ధ్రువ పత్రం తీసుకోవాలి

**బయో మెడికల్ వ్యర్థాలను నిర్లక్ష్యంతో మున్సిపల్ వ్యర్థాల్లో కలిపేస్తే శాఖా పరమైన చర్యలు**

**జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ జిల్లా సమన్వయ కమిటీ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఐ డి ఓ సి లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీ. వినయ్ కృష్ణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు ఫెసిలిటీస్, ల్యాబ్లు, స్కానింగ్ సెంటర్లు, బ్లడ్ బ్యాంకులు, ఎక్స్రే క్లినిక్లు, ఆసుపత్రులు సుమారు1000 వరకు రిజిస్టర్ అయి ఉన్నందున వాటన్నింటి వారి వద్ద నుంచి తయారయ్యే బయో మెడికల్ వ్యర్థాలను నిర్వహించడానికి జిల్లా అథారిటీ డిఎంహెచ్ఓ వద్ద, మెడికేర్ నిర్వహణ సంస్థ నుంచి సర్టిఫికెట్ ను విధిగా పొందాలని సూచించారు. అలా పొందకుండా ఎవరైనా ఇంకా బయో మెడికల్ వ్యర్థాలను నిర్లక్ష్యంతో మున్సిపల్ వ్యర్థాల్లో కలిపేస్తే ప్రజారోగ్యానికి భంగం కలుగుతుందని, అనేక వ్యాధులు ప్రబలడానికి అవకాశం ఉందని అట్టివారిపై శాఖా పరమైన తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఆసుపత్రి నుంచి ప్రతిరోజు బయో మెడికల్ వ్యర్థాలను మెడికేర్ వాహనాల్లో 24 గంటల్లో తరలించాలని, ఒకవేళ దూరాన ఉన్న ఫెసిలిటీస్ నుంచి 48 గంటల్లో వెహికల్స్ ద్వారా జక్రాన్ పల్లి మండల్ పడకల్లోని బయో మెడికల్ వేస్టేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కి తరలించాలని సూచించారు. బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియ, దీనిని గాడిలో పెట్టడానికే ఈ సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని ఒకవేళ ఆసుపత్రులు మూసివేసినట్లయితే జిల్లా వైద్యాధికారికి సమాచారం అందించాలన్నారు. ఇప్పటివరకు 130 ఆసుపత్రులు మూసివేసినట్లు సమాచారం ఉందన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు, మెడికేర్ నిర్వాహకులు ఐఎంఏ, తానా ప్రతినిధులతో తరచుగా మాట్లాడుతూ ఇంకా ఎవరైనా బయో మెడికల్ వేస్ట్ నిర్వహణ ధ్రువపత్రం పొందని వారు ఉంటే వెంటనే నమోదు చేసుకునేలా మీ మీ సంఘాల్లో చర్చించాలన్నారు. అదేవిధంగా జిల్లా వైద్యాధికారి వద్ద నమోదై ఉన్న అన్ని రకాల ఫెసిలిటీసు స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్లు, బ్లడ్ బ్యాంకులు, ఆసుపత్రులు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ ధ్రోవపత్రాన్ని పొందాలని తెలియజేశారు. కేవలం ఇప్పటివరకు 269 ఫెసిలిటీస్ మాత్రమే బయో మెడికల్ ధ్రువపత్రాన్ని పొందారని మిగతా వారందరూ వెంటనే తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింతియాన్ మావి, సబ్ కలెక్టర్స్ బోధన్ వికాస్ మహాతో, ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి. రాజశ్రీ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, జి జి హెచ్ సూపరిండెంట్ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ ప్రసాద్, మెడికేర్ బయో మెడికల్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వాహకులు శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ వో లు డాక్టర్ రమేష్, డాక్టర్ అంజన, డాక్టర్ సమత, ఐఎంఏ అధ్యక్షుడు అజ శ్రీనివాస్, తానా సెక్రెటరీ, పిఓ సుప్రియ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "ప్రతిభా నైపుణ్యంతోనే ఏ రంగంలోనైనా ప్రత్యేక గుర్తింపు"

**ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అంకం గణేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఏ రంగంలోనైనా మన ప్రతిభా నైపుణ్యతల ద్వారానే అసలైన గుర్తింపు పొందగలుగుతామని నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అంకం గణేష్ అన్నారు. చెన్నైలో స్పోట్ హాస్పిటల్ ఆద్వర్యంలో నిర్వహించిన మిరోస్ వర్క్ షాప్, సి.యమ్.ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ అంకం గణేష్ పాల్గొని ఆర్థోపెడిక్ పి.జి విద్యార్థులకు మిరోస్ టెక్నిక్ కు సంబందించిన అంశంపై శిక్షణ ఇచ్చారు. ఆర్థోపెడిక్ లో వచ్చే క్లిష్టమైన కేసులకు సంబంధించి సులభంగా ఎలా పరిష్కరించవచ్చో వివిధ పద్ధతిల ద్వారా ప్రజంటేషన్ తో ఆయన వివరించిన తీరుకు అక్కడ విశేషమైన ఆదరణ పొందారు. అదేవిధంగా ఐదేళ్ళ క్రితం నిజామాబాద్ లో డాక్టర్ అంకం గణేష్ ఇలిజారోవ్ మిరోస్ టెక్నిక్ల ద్వారా చాలా మంది పెంషట్లను కాపాడిన సందర్భాలను విద్యార్థులకు వివరించారు. అందులోని మెలుకువలు విధానాలను తెలియచేసారు. దేశవ్యాప్తంగా ఉన్న ఆర్థోపెడిక్ పి.జి విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ ఆర్థోపెడిక్ సర్జన్స్ ఫ్యాకల్టిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అంకం గణేష్ మాట్లాడుతూ ప్రతిభ, నైపుణ్యం తోనే నిజమైన గుర్తింపును తీసుకోస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ప్రశంస పత్రం అందజేసి అభినందించారు.

# ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని సిపిని కోరిన డిపో మేనేజర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ ఒకటవ డిపో మేనేజర్ బి. ఎస్. ఆనంద్ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను వినతి ద్వారా కోరారు. ఇందులో భాగంగా సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ బస్ స్టేషన్ పరిసరాల్లో ఉన్న ట్రాఫిక్ సమస్యలను, నగరంలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల గురించి విన్నవించారు. అదేవిధంగా సమస్యలను పరిష్కరించి, ఆర్టీసీకి సహకరించాలని కోరారు. పోలీస్ కమిషనర్ ను కలిసిన వారిలో ఆర్టీసీ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ మహిపాల్ ప్రభుదాస్ పాల్గొన్నారు.

# మండల స్థాయి క్రీడా పోటీలలో సత్తా చాటిన తొర్లికొండ విద్యార్థులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



జక్రాన్ పల్లి మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీలలో తొర్లికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈనెల 18 నుంచి 20 వరకు జెడ్ పి హెచ్ ఎస్ పడకల్ క్రీడా మైదానంలో జరిగిన జక్రాన్ పల్లి మండల అంతర్ పాఠశాలల క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు పాల్గొని జూనియర్ బాలుర వాలీబాల్ పోటీలలో విన్నర్స్ గా, జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో విన్నర్స్ గా, సబ్ జూనియర్ బాలుర వాలీబాల్ పోటీలలో రన్నర్ అప్ గా, సబ్ జూనియర్ బాలుర కబడ్డీ పోటీలలో రన్నర్ అప్ గా, జూనియర్ బాలికల వాలీబాల్ పోటీలలో నాలుగవ స్థానం. మార్చ్ ఫాస్ట్ విభాగంలో తృతీయ స్థానం సాధించి బహుమతులు అందుకున్నట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ జక్రాన్ పల్లి మండల అంతర్ పాఠశాలల పోటీలలో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ విజయాలకు కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ ను అభినందించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ పోటీలలో రాణించేలా పాఠశాల విద్యార్థులకు మరింత శిక్షణ ఇస్తామన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగా జమున, తొర్లికొండ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగేంద్ర, సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డాక్టర్ నరసింహారావు, సునీత మాలతి, కృష్ణ, పల్లె గంగాధర్, గౌతమి, వైఎస్ శేఖర్, గ్రామ నాయకులు, యువకులు అభినందించారు.

# బోధన్‌లో వైభవంగా బతుకమ్మ సంబురాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు రంగు రంగు పూలతో చేసిన బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. బురుడు గల్లీ లోని శ్రీ అనంత లక్ష్మీ నారాయణ ఆలయం ప్రాంగణంలో బతుకమ్మలను ఒక చోట పెట్టి ఒక్కొక్క పువ్వేసి.. చందమామా.. అంటూ బతుకమ్మ పాటలతో ఆడపడుచులు ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ సంబరాలు నిదర్శనం అని పలువురు అన్నారు. అందంగా అలంకరించిన బతుకమ్మలను పూజించిన మహిళలు పట్టణంలోని చెక్కి చెరువులో నిమజ్జనం చేశారు. పోయిరా బతుకమ్మా అంటూ గౌరమ్మను తమ ఇంటికి తీసుకెళ్లారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ వెంకటనారాయణ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

**దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం**

**కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, డీఎఫ్ఓ వికాస్ మీనా, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, ప్రగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా బతుకమ్మ సంబురాలు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ సంబురాలను జిల్లాలో వైభోపేతంగా నిర్వహించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై బతుకమ్మ వేడుకల నిర్వహణ కోసం చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ ఉత్సవాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నేపథ్యంలో, జిల్లాలోని అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో బతుకమ్మ శోభ ఉట్టిపడేలా వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో అందంగా ముస్తాబు చేయాలని, ముఖ్య కూడళ్ళు, జన సంచారంతో రద్దీగా ఉండే ప్రదేశాలలో హోర్డింగ్స్, బతుకమ్మ నమూనాలను ఏర్పాటు చేయాని ఆదేశించారు. బతుకమ్మ ఆడే ప్రదేశాలను, నిమజ్జనం చేసే చెరువులు ఇతర నీటి వనరుల వద్ద లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి వసతులను కల్పించాలని, పరిసరాలను శుభ్రం చేయించి ఆయా ప్రదేశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. బతుకమ్మలను నిమజ్జనం చేసే చెరువులు, నీటి వనరుల వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 26న ఎడపల్లి మండలం అలీసాగర్ రిజర్వాయర్ వద్ద బతుకమ్మ ఉత్సవాన్ని అట్టహాసంగా నిర్వహిచడం జరుగుతుందని, ఈ మేరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, బాలికలతో పాటు మహిళా ఉద్యోగులు పాల్గొనేలా చూడాలని, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. 30వ తేదీ వరకు కొనసాగే బతుకమ్మ ఉత్సవాలలో అన్ని శాఖలు భాగస్వాములు కావాలని, ప్రతీ రోజు ఒక శాఖ తరపున బతుకమ్మ పండుగను నిర్వహి ంచాలని, 30వ తేదీన సద్దుల బతుకమ్మను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. అన్ని శాఖలు సమ న్వయంతో పని చేస్తూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, పరి శ్రమల శాఖ జిల్లా మేనేజర్ సురేష్ కుమార్, పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్‌కు జి జి కాలేజ్ విద్యార్థి

**జావెలిన్ త్రోలో ప్రాతినిధ్యం వహించనున్న జైపాల్**

**కళాశాల తరపున స్పైక్స్ అందజేసిన ప్రిన్సిపల్ రామ్మోహన్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ - 2025 పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి బి. జైపాల్ ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలమణి తెలిపారు. జిజి కాలేజీలో బిఎ ఫస్ట్ ఇయర్ చదువుతున్న జైపాల్ ఇటీవల జరిగిన పోటీలలో అద్భుత ప్రతిభను ప్రదర్శించి సౌత్ జోన్ ఛాంపియన్షిప్ కు ఎంపికైనట్లు తెలిపారు. దీంతో జైపాల్ ఈనెల 23 నుంచి 25 వరకు ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలో గల ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించనున్న 36వ సౌత్ జోన్ జూనియర్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలలో జావలిన్ త్రో ఈవెంట్ లో ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా కళాశాల తరపున అతనికి జావెలిన్ స్పైక్స్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రంగరత్నం ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలమణి పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళ కు భూమి పూజ.

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకునేలా ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ సాలుర మండల శాఖ అధ్యక్షులు అల్లే రమేష్ అన్నారు. సాలురా మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ళ కు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఇళ్ళు మంజూరైన వారికి ఇళ్ళు నిర్మించుకునే విధంగా మంజూరి పత్రాలను అందజేశారు. విడతల వారిగా ప్రతి ఒక్కరికి ఇళ్ళు నిర్మించుకనే అవకాశం కలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు నాగరాజు ,వహీద్, గ్రామస్తులు గంట వీరేష్ ,శ్రీకాంత్ ,ఓట్లప్ప ,సాయి రెడ్డి ,బుద్ధ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
23-09-2025


## గాయత్రి సేవా సమితి ఆధ్వర్యంలో

# దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- బాలాత్రిపుర సుందరిగా భక్తులకు అమ్మవారి దర్శనం
- ఇల్లందలో అంగరంగ వైభవంగా అమ్మవారి శరన్నవరాత్రి రజతోత్సవ వేడుకలు





**వర్ధన్నపేట,సెప్టెంబర్22,టైమ్స్ఆఫ్ వార్త:** గాయత్రి సేవాసమితి ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని లోకమాత శ్రీ దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఇల్లందలోని శ్రీ రామలింగేశ్వర స్వామి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం లో గాయత్రి సేవా సమితి ఆద్వర్యం లో అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాసమితి నిర్వాహకులు మాట్లాడుతూ... గత 24 సం వత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలను జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరంతో 25 సంవత్సరాలు పూర్తవుతున్నాయని కనుక లోకమాత శ్రీ దుర్గాదేవి అమ్మవారీ ఆశీస్సులతో అం గరంగ వైభవంగా అమ్మవారి నవరాత్రి రజతోత్సవ వేడుకలను కన్నుల పండుగగా గ్రామస్తులమందరం జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం అమ్మవారి విగ్రహదాతలు గుండపనేని మానస-సంతోష్ రావు దంపతులు (తక్కలపెల్లి రేణుక దేవేందర్ రావు) అని తెలిపారు. అనంతరం వేద పండితులు పూజారి రామకృష్ణ మాట్లాడుతూ...ఈ పవిత్రమైన శరన్నవరాత్రులు, అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి, పూజించి, ఆమె దివ్య ఆశీస్సులు పొందే సువర్ణావకాశం మన కు లభించింది. ఈ శరన్నవరాత్రులు కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, అది చెడుపై మంచి సాధించిన విజయాన్ని, అజ్ఞానం పై జ్ఞానం పొందిన గెలుపును గుర్తుచేస్తుంది. దుర్గమ్మ తన పది చేతులతో లోకాలను రక్షిస్తూ, మహిషాసురుడిని సంహరించి ధర్మాన్ని నిలబెట్టింది. ఆమె శక్తికి, ధైర్యానికి, కరుణకు లోకమాత ప్రతీక. ఈ నవరాత్రులు ప్రతి ఒక్కరూ తమ మనసులో ఉన్న చెడును తొలగించి, మంచి మార్గంలో నడవడానికి సంకల్పించుకోవాలి. రోజు అమ్మవారిని దర్శించుకుని, భజనలు, కీర్తనలు, పూజలతో ఈ ఉత్సవాలను మరింత దివ్యంగా జరుపుకుందాము. ఈ శరన్నవరాత్రులు మీ కుటుంబాలకు సుఖసంతోషాలు, శ్రేయస్సు, ఆరోగ్యాన్ని ఆ చల్లని తల్లి లోకమాత దుర్గాదేవి ప్రసాదించాలని కోరుకుం టూ, యా దేవీ సర్వభూతేషు శక్తిరూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః అంటూ భక్తులకు ఆశీస్సులు అందించారు. అమ్మవారు మొదటి రోజు బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి సేవాసమితి సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## "జాతీయ సదస్సు కరపత్రాల ఆవిష్కరణ"



**టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల, భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నవంబర్ 27వతేదీన జరిగే ఒకరోజు జాతీయ సదస్సు కరపత్రాలను సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రంగరత్నం ఆవిష్కరించారు."కృత్రిమ మేధ యుగంలో విజ్ఞాన శాస్త్రాలకు ఉన్న అవకాశాలు మరియు అవరోధాలు" అనే అంశంపై ఈ జాతీయ సదస్సు జరగనున్నదని సదస్సు సమన్వయకర్తలు డాక్టర్ పి. రామకృష్ణ, భరత్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సౌజన్యంతో జరిగే ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న విద్యావంతులు పాల్గొని ఫలవంతమైన చర్చలు జరిపి, భవిష్యత్ నిర్దేశిత తీర్మానాలను చేయాలని ఆకాంక్షించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రంగరత్నం మాట్లాడుతూ.. కృత్రిమ మేధ ప్రభావాలను తెలుసుకొని, విజ్ఞాన శాస్త్రాలను మానవాళికి మరింత చేరువ చేయాలని సూచించారు. కృత్రిమ మేధ గురించి సమాజంలో పెరుగుతున్న వివిధ అపోహలను తొలగించి, కృత్రిమ మేధతో కూడిన విజ్ఞాన శాస్త్ర అభివృద్ధిలో అందరినీ భాగస్వామ్యం చేసేలా ఆ దిశలో ఉన్న అవకాశాలను, ఎదురవుతున్న సవాళ్లను తెలియజేసే ప్రయత్నంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నామని సమన్వయకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ రాజేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ నహేద బేగం, పి.ఆర్.ఓ. డాక్టర్ దండుస్వామి, ఎన్.సి.సి అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, వినయ్ కుమార్, రంజిత, రమేశ్ గౌడ్, జయప్రసాద్, విజయ, పద్మ, ఏ.ఓ.రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## విడిసి ఏకగ్రీవ ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**



.మాక్లూర్ గ్రామం అభివృద్ధి కమిటీని గ్రామస్తులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామస్తులంత కులాలవారిగా కులస్తుల పెద్దలు సభ్యుల అంగీకారంతో ఒక్కొక్కరిని ఎన్నుకోగా, వారందరు నూతన గ్రామకమిటిని, గ్రామపెద్దల ఆధ్వర్యములో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుడుకల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా కొత్త పెద్ద గంగాధర్, క్యాషియరగా పురుషోత్తంగౌడ్, మర్లశ్రీను, కార్యదర్శులుగా హన్మాన్ రవి( గి ఎస్ ),కొత్తూర్ శ్రీను, సలహాదారులుగా కమ్మరి గోపాల్,కమ్మ శ్రీను, కార్యవర్గ సభ్యులుగా మదార్, కల్లెడ ప్రసాద్, కుమ్మరి రాజేశ్వర్ (చిన్నారి )సంతోష్, గంగాధర్, గంగాధర్, గూండ్ల నడిపెన్నా లు ఎన్నికాయ్యారు కార్యక్రమంలో ,గ్రామప్రజలు మాజీ విడిసి అధ్యక్షులు, మాజీ సర్పంచులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు

# విద్యార్థులందరూ క్రమశిక్షణతో చదువుకోవాలి

### ఎన్ఎస్ఎస్ డిస్టిక్ కోఆర్డినేటర్ నర్సింగ్ శ్రీనివాసరావు





**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ నర్సింగ్.శ్రీనివాసరావు కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ గురించి మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు నిర్వహణ కోసం విద్యార్థులను సంసిద్ధం చేయడం జరిగింది. ఎన్ఎస్ఎస్ ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు అందరూ మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని. స్పెషల్ క్యాంప్ నిర్మాణానికి సన్నద్ధం కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ అంతోటి.తిరుపతి రావు, అధ్యాపకులు జోనాతాన్ బాబు ,రాజేంద్ర కుమార్ ,లక్ష్మీకాంతం , రామకృష్ణ , రమేష్ ,రాజేందర్ , ప్రియ కుమార్ రెడ్డి , ఏ యు యం కృష్ణ, శాంతిప్రియ , గ్రంథ పాలకులు ఏ మోహన్, యు డి సి మదర్, జస్వంత్, అరుణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ లీగ్ టోర్నీకి హేమలత




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బి. హేమలత హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లీగ్ మ్యాచ్ లకు ఎంపికైనట్లు కోచ్ చామకూర బాగా రెడ్డి తెలిపారు. ఇటీవల హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో నిర్వహించిన సీనియర్ మహిళా క్రికెట్ క్రీడాకారిణి ల ఎంపికలలో హేమలత తనదైన శైలిలో అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. ఆమె ప్రతిభ నైపుణ్యతలతో సెలెక్టర్లు ఆకట్టుకుంది. దీంతో ఆమె హెచ్సీఏ సీనియర్ మహిళ క్రికెట్ లీగ్ మ్యాచ్ లకు ఎంపికైనట్లు బాగా రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ నగరంలోని అర్సపల్లి ప్రాంతానికి చెందిన సాయన్న, మమత వ్యవసాయ నేపథ్యంలోని ఈ దంపతుల కుమార్తె అయిన హేమలత చిన్ననాటి నుంచి క్రికెట్ పై ఉన్న మక్కువతో క్రికెట్ కోచ్ బాగారెడ్డి వద్ద శిక్షణ పొందుతూ నిరంతర సాధన, పట్టుదలతో పాటు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రోత్సాహం, కోచ్ లలిత్ రెడ్డి సుశిక్షణలో ఆమె అంచలంచలుగా రాణిస్తుంది. ఆమె శ్రమకు తగిన ఫలితం దక్కింది. దీంతో త్వరలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లీగ్ మ్యాచ్లలో ప్రాతినిధ్యం వహించనుంది. హేమలత హెచ్సీఏకు ఎంపిక కావడం పట్ల నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్, సీనియర్ క్రికెటర్లు ఆమెను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## దయాకర్ గౌడ్‌ను సన్మానించిన టిఎంఆర్పిఎస్

**టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ**

ఎస్సీ, ఎస్టీ స్పెషల్ కోర్టు పిపిగా నియమించబడిన దయాకర్ గౌడ్ ను టిఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టిఎంఆర్పిఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మల్లని శివ మాదిగ, కాంగ్రెస్ నాయకులు మల్యాల గోవర్ధన్ ల ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్ట్ స్పెషల్ పి పి గా బాధ్యతలు చేపట్టిన ఆర్. దయాకర్ గౌడ్ ను వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కోర్టులోనీ ఛాంబర్ లో నాయకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో వీడిసి ఆగడాలు రోజురోజుకు మితిమీరి ఎస్సీ, ఎస్టీల పైన బీసీల పైన గ్రామ బహిష్కరణలు, దాడులు, హత్యలు జరుగుతున్న సందర్భంలో కులాంతర వివాహాలు చేసుకున్న దళితులపై దాడులు కుల బహిష్కరణ గ్రామ బహిష్కరణ జరుగుతున్న తరుణంలో వాటిని అరికట్టడం కోసం దయాకర్ గౌడ్ కు బహుజన బిడ్డ గవర్నమెంట్ స్పెషల్ కోర్ట్ పి పి గా ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం, శుభదాయకం అని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయి ఫెడరేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దారి హరీష్, బోధన్ ఇంచార్జ్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## "రాష్ట్రస్థాయి సేపక్ తక్రాలో జిల్లా మహిళా జట్టుకు ఛాంపియన్షిప్"

### తృతీయ స్థానం దక్కించుకున్న పురుషుల

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**



నిజామాబాద్ జిల్లా మహిళా జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తాక్రా ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకోగా పురుషుల జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 20 నుంచి 22 వరకు జరిగిన 11వ సెపక్ తక్రా సీనియర్ ఇంటర్ డిస్టిక్ మహిళల, పురుషుల టోర్నమెంట్లో జిల్లా మహిళల జట్టు ప్రథమ స్థానం, పురుషుల జట్టు తృతీయ స్థానం సాధించిందని జిల్లా సేపక్ తక్రా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గాదరి సంజీవరెడ్డి తెలిపారు. మహిళల జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి లీగ్ లో వరంగల్, నల్గొండ, ఆదిలాబాద్, రంగారెడ్డి జట్ల పై విజయం సాధించి సెమీఫైనల్ కు చేరుకుంది. సెమీఫైనల్ లో కరీంనగర్ జట్టుపై సునాయాసంగా విజయం సాధించి ఫైనల్ చేరుకుంది. ఫైనల్ మ్యాచ్లో హైదరాబాద్ జట్టుపై ఘన విజయం సాధించింది. హైదరాబాద్ జట్టులో అంతర్జాతీయ క్రీడాకారులు ఉండటం విశేషం. అయినా ఆ జట్టును ఓడించడంపై జిల్లా అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. పురుషుల జట్టు లీగ్ లో కరీంనగర్, వరంగల్, మెదక్ జట్ల పై విజయం సాధించి సెమిస్ కు చేరుకుంది. సెమీఫైనల్ లో అదిలాబాదు పై ఓటమి చెంది మూడవ స్థానం దక్కించుకుంది . విజయం సాధించిన క్రీడాకారులకు వనపర్తి డిఎస్పి, సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిక్క శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులు బహుమతులు అందుకున్నారు. జిల్లా జట్ల విజయంపై సెపక్ తక్రా అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశవ వేణు, గాధరి సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు దీపిక, ల్యాబ్ గంగారెడ్డి, బాగా రెడ్డి, సంఘ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## సింగరేణి కార్మికులకు 34 శాతం బోనస్

(మొదటి పేజీ తరువాయి)..

వాటా చెల్లించడం జరిగిందని, ఈ సంవత్సరం సైతం వారికి గత సంవత్సరం కన్నా 500 రూపాయలు అధికంగా 5500 రూపాయలు లాభాల వాటా చెల్లించడం జరుగుతుందని ప్రకటించారు. సింగరేణిలో 30,000 మంది కాంట్రాక్ట్, పొరుగు సేవల సిబ్బంది పనిచేస్తున్నారని, వీరిలో గత ఆర్థిక సంస్థల్లో నిర్ణీత మాస్టర్లు పూర్తిచేసిన వారికి నిబంధనల ప్రకారం బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. సగటున 5,500 రూపాయల వరకు లాభాల బోనస్ ను కాంట్రాక్ట్ కార్మికులు పొందే అవకాశం ఉందని తెలిపారు. బహుముఖ వ్యాపార విస్తరణ దిశగా సింగరేణి ఈ ఏడాది వచ్చిన 6394 కోట్ల రూపాయల లాభాలు 4304 కోట్ల రూపాయలు సింగరేణి విస్తరణకు, అభివృద్ధి పనుల కోసం కేటాయించినట్లు తెలిపారు.

## కనులవిందుగా దుర్గమాత విగ్రహ ప్రతిష్ఠాపన

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**



దేవినవరాత్రి వేడుకలను పురస్కరించుకొని మాక్లూర్ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు ఘనంగా జరిగాయి. సోమవారం సాయంత్రం ఆయా మండపాల వద్ద కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం నుంచే గ్రామాలు ఉత్సాహోత్సాహాలతో మార్మోగాయి. బ్యాండ్ మేళాలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటలు, టపాసుల గోలతో అమ్మవారిని గ్రామస్తులు ఘనంగా ఆహ్వానించారు. ప్రత్యేకంగా నిర్మించిన శేడ్‌లను ఆకర్షణీయంగా అలంకరించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు నవదుర్గామాతకు ప్రత్యేక పూజలు, యజ్ఞాలు, కుంకుమార్చనలు నిర్వహించనున్నారు. భక్తుల సమక్షంలో, అమ్మవారి మాలధారణ స్వాముల ఆధ్వర్యంలో కమిటీ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు సభ్యులు తెలిపారు.

## బాలత్రిపుర సుందరి దేవి అలంకరణలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ సాయి చైతన్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

దుర్గా మాత దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మొదటి రోజు బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య పాల్గొన్నారు. నిజామాబాదు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో దుర్గా పరమేశ్వరి మాత మందిరము లో ఏర్పాటుచేసిన నవరాత్రుల ప్రారంభోత్సవం సందర్భంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరి అమ్మవారి అలంకరణ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ ప్రజలందరికీ ముందుగా దేవీ నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల మొదటి రోజు బాల త్రిపుర సుందరి అలంకరణ సందర్భంగా నవరాత్రులు నూతన శక్తి, భక్తి, విజయానికి ప్రతీకలు ఈ పవిత్ర సందర్భంగా బాల త్రిపుర సుందరి దేవి అలంకరణ కార్యక్రమంలో పాల్గొనడం మనందరికి దైవానుగ్రహంగా భావించగలమన్నారు. ఈ ఉత్సవాలు సమాజంలో శాంతి, సమరసత, సద్భావనలకు దోహదపడతాయని ఆశిస్తున్నానని అన్నారు. ప్రతి ఒక్కరికీ మాత అమ్మవారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటునట్లు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వారెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ( అడ్మిన్ ), ఎంటిఓ శ్రీ శేఖర్ బాబు (ఎంటిఓ ), తిరుపతి ( వెల్ఫేర్ ), సతీష్ ( హెూమ్ గార్డ్స్ ) దుర్గా పరమేశ్వరి మాత మందిరం ఆర్గనైజర్స్ సిబ్బంది, పోలీస్ కార్యాలయం సిబ్బంది , స్పెషల్ పార్టీ సిబ్బంది, ప్రధాన అర్చకులు జోషి వెంకటేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం, 23-09-2025


# పేరుకే మెనూ - పెట్టింది తిను

**బోనకల్ బీసీ గురుకుల ప్రిన్సిపాల్ నిర్వాహకం పై చర్యలు తీసుకోవాలి**

**గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డిఆర్ఓ కి వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఎరుకే మెనూ పెట్టింది...తిను అంటూ వ్యవహారిస్తున్న బోనకల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కలెక్టర్ కార్యాలయం లోని పరిష్కృతిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో డి ఆర్ వో కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ బోనకల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, సక్రమమైన మెనూ అందించకుండా ప్రభుత్వం పేరుకే మెనూ అందిస్తుందని నేను పెట్టిందే తినాలని విద్యార్థులను హుకుం జారీ చేయడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గురుకుల పాఠశాలలో సమస్యలు విలేయతాండం చేస్తున్న ప్రిన్సిపాల్ మాత్రం పట్టి పట్టినట్లుగా ఎవరిస్తుందని లక్ష్మణ్ అన్నారు ఇటీవల బీసీ గురుకుల లో ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఏఐఎస్ఎఫ్ ప్రతినిధి బృందం బీసీ గురుకులానికి వెళ్లగా ఇక్కడ మీకేంటి పనిని ప్రిన్సిపాల్ జ్యోతిర్మయ్ తోపాటు సిబ్బంది విద్యార్థి నాయకులు పట్ల దురుసుగా వ్యవహరించారని ఇదే విషయంపై జిల్లా అధికారి దృష్టికి తీసుకెళ్లిన ఇటువంటి స్పందన లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బోనకల్ బీసీ బాలుర గురుకుల ప్రిన్సిపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని అదేవిధంగా పై అధికారులు గురుకులాలను విధిగా తనిఖీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగుల్ మీరా మధు శివ వంశీ సురేష జిల్లా నాయకులు నరేందర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు...

## హైదరాబాద్ లో దంచి కొట్టిన వాన.. రోడ్లన్నీ నదులాయే

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



గ్రేటర్ హైదరాబాద్‌లో సోమవా రం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశమం తా మేఘావృతమై కుండపోతగా వర్షం పడింది. ఏకంగా 10.15 సెం.మీ.లుగా భారీగా వాన కురవడంతో నగర రోడ్లు నదులుగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలాశయాలుగా మారా యి. బంజారాహిల్స్ హకీంపేట్‌లో ఓ గోడకూలింది. పలు వాహనాలు కొట్టుకుపోయాయి. పలు ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిం ది. గంటలకొద్ది రోడ్లపైనే వానల్లోనే వాహనాలు నిలిచి ప్రయాణికులు, వాహనదారులు అవస్థలకు గురయ్యారు. బంజారాహిల్స్ లో 10.15 సెం.మీ.లు. శ్రీనగర్ కాలనీలో 9.5 సెం.మీ.లు, ఖైరతాబాద్ పరిధిలో 8.5 సెం.మీ.లుగా వర్షపాతం నమోదైంది. దీంతో రాజ్‌భవన్‌రోడ్, పంజాగుట్ట, లకిడీకాపూల్, సెక్రటరియే ట్ ఖైరతాబాద్ కూడలి, ఐటికారిడార్, మాదాపూర్ ప్రాంతాల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. వాహనాలు బంపర్ టు బంపర్ అన్నట్టుగా కిక్కిరిసిపోయి, ట్రాఫిక్‌లోనే చిక్కిపోయాయి. ఒక కిలోమీటర్ వెళ్ళేందుకు కనీసంగా గంట సమ యం పట్టింది. నగరంలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది.మెహిదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, టోలిచౌక్, వనస్థలిపురం ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. కూకట్‌పల్లి, మియాపూర్, అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్ వంటి ప్రాంతాల్లో రహదారులపై వరదనీరు నిలిచిపోయింది. నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాల వల్ల కురిసిన వర్షం నగరాన్ని అతలాకుతలం చేసింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత జోరువానగా మారింది. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, డి ఆర్ఎఫ్, ట్రాఫిక్ సిబ్బందిని ఐఎండి అప్రమత్తం చేసింది ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది.

## "గిరిరాజ్ కాలేజీలో ఘనంగా బతుకమ్మ సంబరాలు"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో సోమవారం బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర పండగని, ప్రకృతిని ఆరాధిస్తూ పువ్వులతో బతుకమ్మను ఆరాధించే స్త్రీలకు ప్రత్యేకమైన పండుగని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎస్. రంగరత్నం మాట్లాడుతూ తెలంగాణాలో కాకతీయుల కాలం నుండి వస్తున్న ఈ బతుకమ్మ పండుగ తెలంగాణకు విశిష్టమైనదని, మన కళాశాలలో విద్యార్థినుల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల కళాశాలలో బతకమ్మ ఉత్సవాలు ప్రతి సంవత్సరం గొప్పగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్.ఎస్.ఎస్. విభాగాలు, కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించడం జరిగిందని పి.ఆర్.వో. డాక్టర్ దండు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ నహీదా బేగం, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ రజిత, నాగజ్యోతి, దస్తప్ప, వెంకట రమణ, నరేశ్ కుమార్, సుధాకర్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రంజిత, ప్రతిభ, నవీన, లావణ్య, శ్రీలేఖ, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ లెఫ్టినెంట్ డాక్టర్ ఎం. రామస్వామి, ఫిజికల్ డైరెక్టర్ బాలమణి, ఏ.ఓ. రామ్ కిషన్, సూపరిండెంట్ ఉదయభాస్కర్, కార్యాలయ ఉద్యోగులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీ వేదికను విసిట్ చేసిన టెక్నికల్ కమిటీ సభ్యుడు చంద్రమోహన్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ కు వేదిక కానున్న ముప్కాల్ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ టెక్నికల్ కమిటీ సభ్యుడు చంద్రమోహన్ గౌడ్ సందర్శించారు. ఈ నెల 25 నుంచి 28 వరకు ముప్కాల్ లో జరగబోయే 35వ సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ అంతర్ జిల్లా కబడ్డీ ఛాంపియన్షిప్ - 2025 క్రీడా పోటీలకు సిద్ధం అవుతున్న ముప్కాల్ గ్రామాన్ని సందర్శించి క్రీడా మైదానాల ఏర్పాట్లు, క్రీడాకారుల వసతి సౌకర్యాలు, భోజనాలు, వాతావరణ పరిస్థితులు, నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లన్న, నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్, శ్రీనివాస్, అనురాధ, డి వై ఎస్ ఓ కబడ్డి కోచ్ ప్రశాంత్, ప్రేమ్, సాయిలు వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రతినిధులు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు దాతల సహకారం

**క్రీడా దుస్తులు, బహుమతులు అందజేసిన దాతలు**

**ఎన్నారై సూరజ్, ఉదయ్ కుమార్**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయి బాలబాలికల కబడి ఛాంపియన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్న నిజామాబాద్ జిల్లా జట్లకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకారం అందించారు. 35వ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాలబాలికల పోటీలకు ఎన్నారై ఎం. సూరజ్ తన వంతుగా క్రీడస్ఫూర్తితో సుమారు రూ. 70వేల విలువ గల బహుమతులను విజేతలకు స్పాన్సర్ గా చెయ్యడానికి ముందుకు వచ్చారు. అదేవిధంగా చింతకింది ఉదయ్ కుమార్ (సాఫ్ట్వేర్) తనవంతుగా 150 స్పోర్ట్స్ డ్రెస్ లను రెఫరీలకు, వాలంటీర్లకు, వ్యాయామ ఉపాధ్యాయులకు స్పాన్సర్ చేస్తానని ముందుకు వచ్చారు. కబడ్డీ క్రీడకు ఆదరణ కల్పిస్తూ సహకారం అందిస్తున్న దాతలకు కబాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి గంగాధర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జైడి రాజ్ కుమార్ రెడ్డి, సమ వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్ రెడ్డి, మోతె గంగారెడ్డి, శ్యామ్, అశోక్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమ కుమార్, అనురాధ, గణేష్, శ్రీకాంత్, మధు, సాయిలు, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మర్రి మైసమ్మ ఆలయంలో చోరీ..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ శివారులోని పోలీస్ పెట్రోల్ బంక్ ముందు గల మర్రి మైసమ్మ ఆలయంలో దొంగలు పడి ఆలయంలోని సామగ్రిని దొంగిలించారు.సోమవారం తెల్లవారుజాము ఆలయ గేటు తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు.10 కిలోల బరువు గల ఇత్తడి దీపం, కుంది,శఠగోపం అపహరించారు.హుండీలో నుండి నగదు చోరీ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకట నారాయణ తెలిపారు.

## ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం పెంటాకలాన్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో పెగడపల్లి గ్రామానికి చెందిన మేడి మల్లవ్వ గత పది నెలల క్రితం యాక్సిడెంట్ లో మరణించింది. మృతురాలు మహిళ సభ్యురాలు కావడం తో మహిళ సమైక్య సంఘం గ్రూపు నుండి ఆమెకు పది లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సొమ్ము మంజూరు ఐయింది. గ్రామీణ బ్యాంకు ఖాతా దారు కావడంతో బ్యాంకు నుండి ఆమెకి నాలుగు లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ మంజూరు ఆయింది. మొత్తం 14 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సొమ్మును మృతురాలు భర్త కొడుకు పేర బ్యాంకులో ఫిక్సడ్ డిపాజిట్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శ్రీ గీతా , బ్యాంకు సిబ్బంది ఉదయ్ దినకర్ ,రవికుమార్ , మహిళా సభ్యురాలు, సంఘ సభ్యులు లక్ష్మీ అనిత, వీడిసి చైర్మన్ లక్ష్మారెడ్డి, మేడి రవి ,కృష్ణారెడ్డి ,రాజారెడ్డి ,పోతారెడ్డి, గంగాధర్ ,అశోక్ ,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను సోమవారం కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఎన్నికల సంఘం డిప్యూటీ సీఈఓ హరిసింగ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఈవీఎం నోడల్ అధికారి ప్రసాద్ తదితరులు పరిశీలించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ పరిశీలన జరిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా ఏర్పాట్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, జితేందర్ తదితరులు ఉన్నారు.

## కొత్తవారిని తేవడంతో సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం

**లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

లయనిజంలోకి కొత్త వారిని తీసుకురావడం ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం అవుతాయని లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం ఉద్బోదించారు. లయన్స్ నిజామాబాద్ జోన్ అడ్వయిజరీ కమిటీ సమావేశం సోమవారం సాయంత్రంనిజామాబాదు నగరంలోని సందీప్ గార్డెన్స్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ వీరేశం ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ల బాధ్యులు నూతన సభ్యత్వంపై దృష్టి సారించాలని సూచించారు.లయన్స్ నిజామాబాదు రీజియన్ చైర్మెన్ ఉదయ సూర్యభగవాన్, జిల్లా అదనపు కోశాధికారి పి. లక్ష్మినారాయణ, జిల్లా చైర్మెన్ డి. యాదగిరి,రీజియన్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు, రీజియన్ పీఆర్వో చింతల గంగాదాస్,జోన్ చైర్మెన్లు, బొబ్బ నర్సింహరావు, దారం భూమన్న తదితరులు పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066